# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 14 ఫిబ్రవరి 2024


## లారీ ఢీ కొని 50 గొర్రెలు మృతి

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం పెద్దశెట్టిపల్లె వద్ద 50 గొర్రెలు లారీ ఢీకొనడంతో చనిపోయాయి, మరో 50 గొర్రెలకు గాయాలయ్యాయి. మంగళవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో జరిగిన ఈ ప్రమాదం జరిగింది. జమ్మలమడుగు మండలం బొమ్మాయి పల్లె నుంచి దువ్వూరు వైపు తీసుకెళ్తున్న గొర్రెల కాపర్లు ప్రమాదం నుంచి బయట పడ్డారు. విషయం తెలుసుకున్న జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

## ముఖాముఖి పోస్టరు విడుదల

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



కడప నగరం టీడీపీ కార్యాలయంలో శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డిలు నిరుద్యోగులతో ముఖాముఖి పోస్టరును విడుదల చేశారని ఆర్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి, యువజన సంఘం నాయకులు దామోదర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగులు నోటిఫికేసన్లు రాక సంవత్సరాల తరబడి కోచింగ్ సెంటర్లలో, రూముల్లో మగ్గిపోతున్నారని అనేక సమస్యలతో యువత నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. 18న జరిగే సభకు నిరుద్యోగులు, యువత హాజరై తమ అభిప్రాయాలను పంచు కోవాలని తెలిపారు. అలాగే 2023-24 కరెంట్ అఫైర్స్ పుస్తకం ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రతి నిరుద్యోగికి సూచించారు.

## బిల్లులు రాక

# అయోమయంలో కాంట్రాక్టర్



బద్వేలు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

**ప్రజాప్రతినిధులపై మండిపడుతున్న కాంట్రాక్టర్లు**

**బిల్లులు ఇవ్వకపోతే పార్టీ మారే యోచనలో కాంట్రాక్టర్లు**

**దిక్కుతోచని స్థితిలో అధినాయకుడు**

మున్సిపాలిటీకి రూ.130 కోట్లు నిదులు మంజూరు చేసిన నేపథ్యంలో దాదాపు రూ.35కోట్లకు పైగా పనులు చేసిన కాంట్రాక్టర్లకు నెలలు జరుగుతున్నా బిల్లులు రాకపోవడంతో అయోమయంలో పడ్డారు. కొద్ది నెలలుగా చేసిన పనులకు బిల్లులు ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ డిసి.గోవింద రెడ్డిపై ఒత్తిడి తెస్తున్నా చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని కాంట్రాక్టర్ చెప్పకనే చెబుతున్నారు. ఎన్నికల కోడ్ తరుముకొస్తుండడంతో బిల్లులు రోజురోజుకు ఆలస్య మవుతున్న నేపథ్యంలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేక ఎమ్మెల్సీ డిసి.గోవింద రెడ్డి తలపట్టుకుంటున్నారు. ఇదిలా ఉంటే బిల్లుల చెల్లింపులో సమన్యాయం చేయడంలేదని కొందరికి మాత్రమే చెల్లించి మిగిలిన వారికి ఇవ్వడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని అసంతృప్తితో ఉన్నారు. ఈ విషయం ఎక్కడ పడితే అక్కడ చర్చ గా మారడంతో ఎన్నికలకోడ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఏమిచేయాలో పాలుపోని స్థితిలో ఎమ్మెల్సీ ఉన్నారు. కాంట్రాక్టర్లు మాత్రం బిల్లులు చెల్లిస్తారని ఎమ్మెల్సీ హామీలు ఇస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో బిల్లుల పంపిణీలో అన్యాయం జరుగు తుందని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కాంట్రాక్టర్లు అసమ్మ తితో ఉండడమే కాకుండా సమావేశాలు జరిపిన ప్రతిసారి దుమ్మాకొడుతూ వారి నిరసన తెలపకనే తెలుపుతున్నప్పటికీ ఈ విషయాన్ని అధినాయకుడు గుర్తించలేక పోవడం వలన అనేక మంది కాంట్రాక్టర్లుగా ఉన్న వైసీపీ నాయకులు అసమ్మతితో ఉన్నారు. ఇదే అదునుగా భావించిన టీడీపీ నాయకులు మున్సిపాలిటీ లోని కాంట్రా క్టర్లకు ఎరవేస్తున్నట్లు సమాచారం. బిల్లుల చెల్లింపు బాధ్యత మాది అని టీడీపీ వైపు రావాలని ఇప్పటికే కొంతమందితో మంతనాలు జరిపినట్లు సమాచారం. కొంతమంది కాంట్రాక్టర్లు టీడీపీవైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. బిల్లుల చెల్లింపులో మొదటినుంచి అన్యాయం జరుగుతుందని సమన్యాయం చేయ కుండా కొంతమందికే చెల్లించారని ఆగ్రహంతో చెప్పుకోలేక నానా అవస్థలు పడు తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే కేవలం రూ.35 కోట్లు మాత్రమే పనులు చేయడం, మిగిలిన 90 కోట్లకు పనులు చేయకపోవడంతో నిదులు మురిగి పోతున్నాయి. చేసిన వాటికే బిల్లులు ఇవ్వలేదని కొత్త పనులు ఎలా చేయాలని కాంట్రా క్టర్లు ధ్వజమెత్తారు. కొన్ని వార్డులలోనే పూర్తిస్థాయిలో రోడ్డు పనులు చేసి నప్పటికీ కొన్ని వార్డులలో ఒక్కసీసీ రోడ్డు కూడా వేయలేదనే విమర్శలు వినవస్తు న్నాయి. ఇలాంట సమయంలో కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించకపోతే ధ్వజమెత్తేం దుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో బిల్లుల చెల్లింపుపై సమావేశంలో నాయ కులకు, కాంట్రాక్టర్లకు అనేక గొడవలు జరిగిన సంఘటనలు లేకపోలేదు. ఇటీవల కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లింపులో సమన్యాయం చేయలేదని, కొందరికి మాత్రమే చెల్లించి మిగిలిన వారికి చెల్లించలేదని మండిపడుతున్నట్లు తెలుస్తోంది.

# ఇదేమి టెన్షన్ బాబోయ్...

## మూడు దశాబ్దాలుగా అభ్యర్థుల ఎంపికలో తీవ్ర జాప్యం

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ఎంపిక తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. టెన్షన్‌తో టికెట్ ఆశిస్తున్న నేతలు హడలెత్తి పోతున్నారు. అభ్యర్థుల ఎంపికలో అధిష్టానం అనుసరిస్తున్న వైఖరి తప్పేమి కాదు. దశాబ్దాలుగా ఇదే తంతు నడుస్తోంది. ప్రధానంగా తెలుగుదేశం పార్టీలోనే ఈ పరిస్థితి కనిపిస్తోంది. జిల్లాలో మిగతా నియోజకవర్గాలతో పోలిస్తే రాజంపేట అభ్యర్థి ఎంపిక విషయంలో అధిష్టానం వ్యవహార శైలి పార్టీ నేతలకు అంతుపట్టడం లేదు. ఎందుకిలా జరుగు తోందని తలలు పట్టుకుంటున్నారు. అభ్యర్థి ఎంపిక లో జరుగుతున్న జాప్యం పార్టీ విజయావకాశాలపై ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొత్తులపై నిర్ణయం కొలిక్కి రాకపోవడంతో ఈ దఫా ఈ పిరిస్థితి ఏర్పడినా గతంలోనూ ఇదే పరిస్థితి కనిపించింది. 1994 నుంచి రాజంపేట టిడిపి ఎంపికలో జరుగు తోన్న ట్విస్ట్ నేటికీ కొనసాగుతోంది. 30 ఏళ్లు కావ స్తున్నా చివరి వరకు అభ్యర్థి ఎంపికలో టెన్షనే టెన్షన్. పలితంఅ ఎంపికైన అభ్యర్థులకు జనంతో కలిసి ప్రచా రం చేపట్టేందుకు సమయం లభించడం లేదు. ఇది కూడా పార్టీ విజయాకాశాలపై ప్రభావం చూపుతోం దన డంలో సందేహం లేదు. పార్టీ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత నాలుగు మండలాలలున్న నియోజకర్గం నేడు ఆరుకు పెరిగింది. వీరబల్లి, సుండు పల్లి మండలాల్లో పర్యటన అభ్యర్థులకు ఆషామాషీ కాదు. కనీసం ఒక మండలం లో పర్యటించాలంటే ఒక రోజు పడుతుంది. ఇక గ్రామ గ్రామాల్లో తిరగాలంటే పరిస్థితి ఎలా ఉంఉందో ఊహించవచ్చు. వీరబల్లి, సుండుపల్లి నుంచి సిద్ధవటం మండలం చివరి వరకు పర్యటించాలంటే కనీస దూరం 100కి.మీ.. భౌగోళిక పరంగా నైస్వర్గికంగా అభ్యర్థుల ఎంపిక తరువాత గ్రామాల్లో పర్యటించడం ఆషా మాషీ కాదు. ఈ విధంగా నియోజక వర్గ పరిస్థితి ఉంటే అభ్యర్థి ఎంపికను తెలుగుదేశం అధిష్టానం కాచి వడపోస్తునే ఉంది. నెలకో అభ్యర్థి పేరు తెరమీదకు వస్తోంది. సామాజిక సమీకరణలు మారిపోతున్నాయి. మొన్నటి వరకు అధికార వైసిపి అభ్యర్థి ఎంపిక తరువాత తెలుగుదేశం పార్టీ అధిష్టానం అభ్యర్థిని ప్రకటిస్తారని ఆశించారు. వైసిపి ఎంపిక జరిగి కూడా 20 రోజులు కావస్తోందిపన జనసేనతో పాటు బిజెపి కూడా టిడిపితో కలుస్తున్న నేపథ్యంలో అభ్యర్థి ఎంపిక కత్తిమీద సాములా మారింది. ఒకవైపు టికెట్ల వేట లో ఉన్న అభ్యర్థులు నియోజక వర్గంలో పర్యటనల కంటే అధిష్టానం దృష్టిలో ఎలా పడాలి? విజయావకాశాలు తమ కే ఉన్నాయనే విషయం ఎలా చెప్పాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ నేప థ్యంలోనే వీరు పార్టీ కార్యక్రమాలపై ఒకింతదూరంగా ఉంటున్నారనడంలో సందే హం లేదు. మొక్కబడి పర్యటనకు పరిమితమవుతున్నారు. నెలరోజుల ముందు వరకు రాజంపేట టిడిపి టికెట్ ఆశిస్తున్న అసెంబ్లీ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు అన్నమయ్య జిల్లా పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు గంటా నరహరి, పోలి సుబ్బారెడ్డి విస్తృతంగా పార్టీ కార్యక్రమాలు పోటీ పడి నిర్వహిం చారు. అభ్యర్థుల ఎంపిక క్లైమాక్స్‌కు చేరింది. పొత్తుల కుంపటి ఖరారైంది. ఈనేపథ్యంలో రాజంపే




టికెట్ జనసేకు ఇస్తారే మోనన్న ప్రచా రం పెద్దఎత్తున జరిగింది. ఇప్పటి వరకు నియోజక వర్గంలో జనసేన శ్రేణులకు పట్టు లేదనే చెప్పాలి. గత చరిత్ర కూడా అధ్వానంగానే ఉంది. జనసేన టికెట్ ఆశిస్తున్న డిఆర్‌డిఎ విశ్రాంత అధికారి ఎల్లటూరి శ్రీనివాస రాజు పది రోజులుగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ప్రతి మండలంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. జనసేన శ్రేణులు తమకే టికెట్ అని అభిప్రాయాన్ని ప్రజల్లో కలిగి స్తు న్నారు. ఇది టిడిపి శ్రేణుల్లో కొంత అయోమయాన్ని నింపింది. అయినా వారు టికెట్ తమకే ఇస్తారనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. తాజాగా టిడిపి అధిష్టానం చెంగల్ రాయుడు, జగన్‌మోహన్‌రాజు, పోలి సుబ్బారెడ్డి అభ్యర్థి త్వాలను లోతుగా పరిశీలిస్తోంది. ఇప్పటికే వారికి సంబం ధించిన సమగ్ర సమాచారాన్ని తెప్పించుకున్నట్లు సమాచారం. ఏ అభ్యర్థితో అయితే పార్టీకి బహుళ ప్రయో జనాలు ఉంటాయో ఏ సామాజికవర్గం నుంచి ఓట్లు ఎక్కువగా సమకూరి పార్టీకి లబ్ది చేకూరుతుంది. క్షేత్రస్థాయిలో సత్తా ఎవరికుంది? ఇతర సామాజిక వర్గాల ఓట్లను మలచుకోవడంలో ఎవరికి ఏమాత్రం అవకాశాలు ఉన్నాయి? ఆర్థికంగా ఎవరి శక్తి ఎంత అనే విషయాల్లో అధిష్టానం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. అంతిమంగా పార్టీ క్యాడర్ ఎక్కువ మండలాల్లో పట్టు ఎవరికి ఉందనే విషయంపై అధిష్టానం పరిశీలిస్తున్నట్లు సమచారం. తాజీగా మంగళవారం తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఐవిఆర్ఎస్ సర్వే నిర్వహించింది. పార్టీ జిల్లా అధ్య క్షులు జగన్‌మోహన్‌రాజు అభ్యర్థిగా ఎవరు బలపరుస్తున్నారు, నోటాకు ఎవరు ఓటు వేసే అవకాశం ఉందనే కోణంలోనూ పరిశీలన జరిపింది. మొబైల్ ఫోన్లలో సర్వే నిర్వహించారు. మిగతా బరిలో ఉన్న అభ్యర్థులకు కూడా ఇదే విధం గా సర్వే చేస్తారా అనే విషయం పార్టీ వర్గాల్లో ఉంది. పార్టీ అధిష్టానం ఏ విధంగా ఆలోచిస్తుందో తెలియదు కానీ టిడిపి ఎంపీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం ఐవిఆర్ఎస్ నోటాకు ఓటేస్తారా అనే సర్వే నిర్వహించారు. అభ్యర్థులకు మద్దతు ఎంత, వ్యతిరేకత ఎంత అనేది అంచనా వేసేందుకే సర్వే చేపట్టినట్లు తెలిసింది. రాజంపేట అభ్యర్థి ఎంపికలో జాప్యం పార్టీ శ్రేణులను కలవరపరుస్తోంది. అంత గ్గతంగా కూడా ఫలానా నేతకు ఖరారు చేస్తున్నట్లు సంకేతాలు కూడా లేకపోవ దంతో ప్రచారంలోకి వెళ్లి డబ్బు ఖర్చు చేసేందుకు ఆశావహులు ఆలోచించే పరి స్థితి ఏర్పడింది. ఈనెల 16వ తేదీ తరువాత టిడిపి అభ్యర్థుల మొదటి జాబితా ప్రకటించే ఆవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# రాయచోటి పట్టణ అభివృద్ధి, సుందరీకరణే ధ్యేయం

**కొత్తపేట, రామాపురం అభివృద్ధికి కృషి**

**సిమెంట్ రోడ్లకు భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**

రాయచోటి, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త :



రాయచోటి పట్టణ అభివృద్ధి, సుందరీకరణే ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని కొత్తపేట రామాపురంలోని నాయీ బ్రహ్మణ కాలనీ, సత్యనారాయణపురంలలో రూ. 79.19 లక్షల గడప గడపకు మన ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘ నిధులతో నిర్మాణాలు పూర్తి చేసిన 5 సిమెంట్ రోడ్ల ప్రారంభంలోనూ, 2 సిమెంట్ రోడ్లకు భూమి పూజ కార్యక్రమ శిలాఫలక ఆవిష్కరణలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, కౌన్సిలర్ నాగంజరలి, భాస్కర్‌తో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. జన సందోహం మధ్య పండుగ వాతావరణంలో అభి వృద్ధి పనుల ప్రారంభోత్సవాలను శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వందపడకల ఆసుపత్రి, అర్బన్‌పట్టణ ఆరోగ్య కేంద్రాలు, బస్‌స్టాండ్, విస్తరణ, డైట్ మున్సిపల్ పార్క్, రైతు బజార్, క్రికెట్ స్టేడియం, నగరవనం, శిల్పారామం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చాయన్నారు. రహదారులు అబభివృద్ధి, పట్టణ సుందరీకరణ తదితర అభి వృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. సీఎం జగన్ 99 శాతానికి పైగా హామీ లను నెరవేర్చి ఆదర్శ సీఎంగా ప్రజల మన్ననలను పొందారన్నారు. జిల్లా కేంద్రం ఏర్పాటుతో పట్టణ రూపురేఖలు మారాయన్నారు. కొత్తపేట రామాపురం అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తున్నామన్నారు. అనంతరం కొత్తపేట రామా పురంలోని నాయీ బ్రహ్మణ కాలనీ, చౌడేశ్వరి సంఘం వీధులు, సరస్వతి నగర్, గరుడాద్రి వీధి, ఎం. ధర్మారెడ్డి వీధి, సిఐ రోడ్డు, చర్చి వీధులలో ఆయన పర్యటించారు. తాగునీరు తదితర సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. నాయీ బ్రహ్మణ కాలనీలోని రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిసి రోడ్ల ప్రారంభ కార్యక్రమాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకి మార్కెట్ కమిటి చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు ఘన స్వాగతాలు పలికి గజమాల, దుశ్శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కొలిమి హరూన్, కౌన్సిలర్లు ఆసీఫ్ అలిఖాన్, షబ్బీర్, రియాజ్, కసిరెడ్డి వెంకట, నరసింహారెడ్డి, నాయకులు శంకర్‌రెడ్డి, యర్రపురెడ్డి బ్రహ్మానందరెడ్డి, కో ఆప్షన్, హాజరత్ ఖాదర్‌వలి వలి, నాయీ బ్రహ్మణ, సంఘ, నాయకులు భూషణం, కృష్ణ, రవి, రామాంజి, మున్సిపల్ ఎఇ కృష్ణారెడ్డి, ఆర్ఐ మల్లిఖార్జున పాల్గొన్నారు.

# కార్యకర్తలతో కళకళలాడిన మండిపల్లి భవన్

రాయచోటి, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త



రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలోని మండిపల్లి భవన్ మంగళవారం కార్యకర్తలతో కళకళలాడింది. రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అభిమానులు తరలివచ్చి మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలతో సత్కరించారు. పార్టీ కార్యాలయం ఎదుట బాణసంచాలు కాల్చుతూ తరలి వచ్చిన పార్టీ అభిమానులను తమ గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పని చేయాలని, అందరికీ అండగా ఉంటామని వైసిపి పాలనలో జరిగిన అవినీతి అక్రమాలు, ధరల పెరుగుదల, నాయకుల దౌర్జన్యాలు అన్ని ప్రజలకు వివరిస్తూ ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ, ముఖ్యంగా మహిళలకు చేపట్టిన పథకాలు, మహిళలకు తెలియజేస్తూ ముందుకు వెళ్లాలని కార్యకర్తలకు రాంప్రసాద్‌రెడ్డి సూచించారు. వచ్చిన కార్యకర్తలం దరితో మమేకమై వారితో ముఖాముఖిగా మాట్లాడి వారిలో ఉత్సాహం, ధైర్యం నింపారు. అందరం కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీని గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును చేయాలని, ప్రతి ఒక్కరూ సైనికు డిలా కంకణం కట్టుకొని పని చేయాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తాము అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, మీ సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని రాంప్రసాద్‌రెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో స్వీట్స్ పంచి ఒకరినొకరు ఆనందం వ్యక్తపరుచుకున్నారు.

## గెలుపే లక్ష్యంగా...

# దూకుడు పెంచిన నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి



పీలేరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

తెదేపా గెలుపే లక్ష్యంగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గంపై పట్టుబిగిస్తూ దూకుడు పెంచారు. మండలంలోని వేపులబైలు గ్రామం కంచెంవారిపల్లె, నగరి, చెరుకు వారిపల్లె, మొటుకువారిపల్లె, మిట్టపల్లె, కురవపల్లె, వరంపాటివారిపల్లె లలో ఇంటింటా తిరిగి తెదేపా ప్రవేశపెట్టిన పథకాలు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయనకు రైతులు మహిళలు గ్రామస్తులు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడతూ నియోజక వర్గం లో కొండలు, గుట్టలు మాయం చేస్తూ ఇసుక , మైనంగ్ లాంటి ప్రకతి సంపదను దోచుకుంటున్న వైకాపా నాయకుల్ని తరిమికొట్టాలని తెదేపా జాతీయ నేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని పట్టణం గ్రామా ల్లో ప్రభుత్వ , పోరంబోకు భూములతో పాటు కొండలు, గుట్టలు, భూములు కొల్లగొడుతూ మైనింగ్, ఇసుకలాంటి ప్రకృతి సంపద, ప్రభుత్వప్రజల సొమ్ము వందల కోట్లు దోచుకుంటున్నారని మండిపడ్డారు. అవి చాలక రైతుల పట్టా భూములపై కూడా పెత్తనం చెలాయిస్తున్నారన్నారు. అక్రమ సంపాదనతో ఓట్లు కొనాలని ప్రయత్నిస్తున్న వారికి వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కుతో గుణపాఠం చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వంలో మోసపోయిన మహిళలు ఆర్థికంగా ఎదుగుదలే లక్ష్యంగా చంద్రబాబు ప్రకటించిన పథకాలతో మహిళలు మహాశక్తిగా ఎదగాలని, రాష్ట్ర మహిళల అభివద్ధి సంక్షేమం దష్టిలో పెట్టుకుని అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని తెదేపా మహిళల కోసం చేపట్టిన ఆడ బిడ్డ నిధి కింద 18 ఏళ్ల నిండిన స్త్రీలకు రూ.15వేలు, ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేల, దీపం పథకం ద్వారా ఏడాదికి గహిణీలకు 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తూ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలందరికి టిక్కెట్లు లేని ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలకు తెదేపా శ్రీకారం చుట్టునుందన్నారు. తెదేపా అధికారంలో ఉన్నప్పుడు రెండువందల పెన్షన్ రెండువేలు చేసింది చంద్రబాబు అన్నారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల అదికారంలో వెయ్యి ఇచ్చారని, సంవత్సరానికి 250లు మాత్రమే ఇచ్చారని అన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే వద్దులు, వితంతువులకు నాలుగువేల రూపాయలు పెన్షన్ అందిస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్య కర్తలు నల్లారి అబిమానులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించండి

**కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావు**

రాయచోటి, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త :



జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లో సాంఘీక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు, డిఆర్ఓ సత్యనారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు, రెవెన్యూ, ప్రాసిక్యూషన్ విభాగాలు సమన్వయంతో పని చేసి ఎస్సీ, ఎస్టీ వర్గాలపై నమోదు అయిన కేసుల్లో జాప్యాన్ని నివారించి సత్వర న్యాయం అందించాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో భాగంగా సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులు నిష్పక్షపాతంగా విచారించి కేసులు నమోదు చేయాలన్నారు. ఎఫ్ఐఆర్ కాగానే బాధితులకు పరిహారం అంద జేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ కేసులను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఎస్సీ, ఎస్టీలకు ఎక్కడ అన్యాయం జరిగినా అధికారుల దృష్టికి తీసుకు రావాలని డివిఎంసి కమిటీ సభ్యులకు సూచించారు. బాధితులకు సత్వరం న్యా యం జరిగేలా పోలీసులతో పాటు సంబంధిత శాఖల అధికారులు చొరవ తీసు కోవాలన్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం సకాలంలో అందే లా చూడాలన్నారు. మండల, డివిజన్ స్థాయిలో ప్రతి నెల క్రమం తప్పకుండా సివిల్ రైట్స్ నిర్వహించాలని, ఎస్సీ, ఎస్టీ కేసులను సంబంధించి కుల దృవీకరణ పత్రాలను సంబంధిత తహశీల్దార్‌లు వెంటనే జారీ చేయాలని, దీనిని తగిన పర్యవేక్షించాలని ఆర్డీవోలకు సూచించారు. స్పీడ్ కేసులలో త్వరిగతిన జడ్జిమెంట్ వచ్చేలా పోలీసు, న్యాయశాఖ పివిలు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి ఎలాంటి పక్షపాతం, జాప్యం లేకుండా విచారణ చేయడం జరుగుతోందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా తమ దృష్టికి తీసుకరావాలని సభ్యులను కోరారు. జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రగతి, ఆయా అంశాలలో తీసుకున్న చర్యలపై డివి ఎంసి సభ్యులు అడిగిన సందేహాలకు కలెక్టర్, ఎస్పి సందేహ నివృత్తి చేశారు. అనంతరం రాయచోటిలో అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలని, జిల్లాలోని అన్ని మండలాల్లో స్మశాన వాటికలు కూడా ఏర్పాటు చేయాలని కమిటి సభ్యులు కలెక్టర్‌కు విన్నవించారు. ఈ అంశాలను ప్రత్యేక దృష్టితో సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. సమీక్ష సమావేశంలో రాజంపేట ఆర్డిఓ మోహన్‌రావు, డిఎస్పీలు మహమూబ్‌బాష, కేశప్ప, విఎన్ కె. చైతన్య, సాంఘీక సంక్షేమశాఖ జిల్లా అధికారి జాకీర్ హుసేన్, బిసి సంక్షేమశాఖ అధికారి సందప్ప, న్యాయశాఖ పబ్లిక్ ప్రాసిక్యూటర్, జిల్లా నిఘా పర్యవేక్షక కమిటి సభ్యులు పాల్గొన్నారు.


హామీలు నిలబెట్టుకోని ఎమ్మెల్యే రాచమల్లు ...2లో

సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి : డిఎస్‌పి ...2లో

వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ... 4లో

కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి...4లో

## కార్మికులకు అన్ని పథకాలు అందించాలి

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



సంఘటిత, అసంఘటిత కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖ నుంచి వచ్చే అన్ని ప్రభుత్వ పథకాలు అందించాలని ప్రొద్దు టూరు నియోజకవర్గ అభివృద్ధి వేదికగా కార్మిక శాఖాధికారులను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక గంజికుంట నాగరాజు పెండింగ్‌లో ఉన్న డెలివరీ, డెత్ క్లెయిమ్‌లను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. లేబర్ పాలసీలను అమలు చేయడంతో పాటు భవన నిర్మాణ కార్మికులుగా గుర్తింపు పొందిన వారికి ఆయా రంగాల వారీగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే పనిముట్లను అందించాలని కోరారు. అర్హులైన వారికి ఆయా రంగాల వారీగా లేబర్ కార్డులను ఇవ్వడంతో పాటు యాజమాన్యం వారి చేత లేబర్ పాలసీలను అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కార్మిక శాఖాధి కారులు తక్షణమే సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా చఉూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజుతో పాటు న్యాయ రంగ నరసింహారెడ్డి, పారిశ్రామిక రంగం రవి, చేనేత రంగం కంకర శ్రీను, భవన నిర్మాణ రంగం పెయింటర్ కార్మికుడు అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో ప్రాంగణ ఎంపికలు

ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆల్‌సెక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు వారు బీటెక్ చివరి ఏడాది, ఎంబీఏ విద్యా ర్థులకు ఎగ్జిక్యూటివ్ సపోర్టు ఆఫీసర్ ఉద్యోగాల కోసం నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో అన్ని బ్రాంచ్‌లో శిల్ప, నందు, ప్రదీప్, వెంకట మంజు నాథ, మల్లికార్జున, రిత్యా కల్యాణి, వీరకీర్తి, ఆయేషాతో పాటు తదితరులు ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. వీరికి ఏడాదికి 2.2 లక్షలు ప్యాకేజీ ఇవ్వడం జరుగుతుందని టీపీవో రఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులు ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.వెంకటేశ్వరరెడ్డి, హెచ్‌ఓడీలు అభినందించారు.

## కుందూనదిలో పడి వ్యక్తి మృతి

రాజుపాళెం,ఫిబ్రవరి13,ప్రభాతవార్త



మండల పరిధిలోని టంగుటూరు గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు కుందూ నదిలో మునిగి గుడిపాటి హుసేన్‌భాష (35) మృతిచెందాడు, ఈ విషయమై యస్ఐ తులసి నాగప్రసాద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలలోకి వెళ్ళితే కానగూడూరు గ్రామానికి చెందిన మృతుడు పొలం పనుల నిమిత్తం పొలానికి వచ్చి ప్రమాద వశాత్తు కుందూనదిలో మునిగి మృతి చెందినట్లు, మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 31వ వార్డు నేతాజి నగర్ ప్రాంతాలలో వార్డు ఇన్చార్జీ మేరువమూర్తి, నీలిమ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వ హించిన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రొద్దుటూరు టిడిపి ఇన్చార్జీ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ప్రతి ఇంటికి వెల్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మిని మేనిఫెస్టోలోని సంక్షేమ పథకా లను ప్రజలకు వివరిస్తూ సంబంధించిన కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి నాయకులు సీతారామిరెడ్డి, నీలిమ, మేరువమూర్తి, బోగాల లక్ష్మినారాయణమ్మ. లక్ష్మిదేవి, ఆవుల దస్తగిరయ్య, తాటి శ్రీనివాసులు యాదవ్, మేరువ కుమార్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## షర్మిలను కలిసిన రాజబోయిన శ్రీకాంత్

రైల్వేకోడూరు రూరల్ ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిలను ఇటీవల తాను మర్యాదపూర్వకంగా కలిసినట్లు రైల్వేకోడూరు కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజబోయిన శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పార్టీలో అంకితభావంతో పని చేసి రైల్వే కోడూరులో కాంగ్రెస్ పార్టీకి చక్కటి మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తామని చెప్పారు. షర్మిల బాధ్యతలు చేపట్టాక కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తల్లో జోష్ వచ్చిందనీ, రైల్వేకోడూరులో షర్మిల తర్వలో పర్యటించనున్నారని చెప్పారు.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న మేడా రఘునాథరెడ్డి

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



వైసిపి రాజ్యసభ అభ్యర్థి మేడా రఘునాథరెడ్డి మంగళవారం విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికల్లో విజయం కోసం అమ్మ వారిని మొక్కుకున్నట్లు తెలుస్తోంది. ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నేపథ్యలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ఛైర్మన్‌తో పాటు ఈఓలు రఘునాథరెడ్డికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ప్రసాదం అందజేశారు.

## ఏపీ జెఏసి ఉద్యమ విజయవంతానికి పోరాడాలి

### జెఏసి ఛైర్మన్ ఎస్.వి. రమణ

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర స్థాయి లో జరగనున్న జెఏసి ఉద్యమానికి ప్రతి ఉద్యోగి పాల్గొని విజయ వంతం చేయాలని రాజంపేట తాలూకా జెఏసి ఛైర్మన్ రమణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్‌జిఓ కాలనీ వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకుల సమావేశం నిర్వ హించి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. వేల కోట్ల రూపాయలు ఉద్యోగ ఉపాధ్యాయులకు బకాయి ఉన్నా ప్రభుత్వం స్పందించకపోవడం, కనీస డిమాం డ్లు కూడా పరిష్కరించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. తమ డిమాండ్ల సాధనకు ఈనెల 15, 16 తేదీల్లో ఉద్యమ కార్యాచరణలో భాగంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాని నిర్ణయించారు. 15న రాజంపేట ర్యాలీ, ధర్నా, 16 కార్యక్రమంలో జెఏసి బి. హరిప్రసాద్, చంద్రశేఖర్‌రెడ్డి, వదరయ్య, నాగరాజు, జమాల్ బాష, ఎస్. రామాంజులు, లక్ష్మీదేవి, విజయకుమారి, శ్రీదేవి, హరి ప్రసాద్, మహేష్, ఆదినారాయణ పాల్గొన్నారు.

## హామీలు నిలబెట్టుకోని ఎమ్మెల్యే రాచమల్లు

### టిడిపి ఇన్చార్జి జివి ప్రవీణ్‌కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజికవర్గంలో 2019లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రతి నిరుపేదకు రెండు సెంట్లు నివాసిత స్థలం ఇప్పించి గృహాలు నిర్మించి ఉచి తంగా అందిస్తామని చెప్పిన మాట ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి నిలబెట్టు కోలేదని టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక 31వ వార్డులో ఇన్చార్జి మేరువ నీలిమా మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలోతొక్కి 2024 ఎన్నికలకు సిద్దమతున్నారని, ఈనెల 15న ఎన్నికల ప్రచారం మొదలుపెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. నాడు నిరుపేదలకు ఇంటి నిర్మాణం పూర్తి చేసి ఇవ్వకపోతే 2024లో పోటి ప్రచారం చేస్తామని చెప్పడం ఆయనకే చెల్లిందన్నారు. ప్రజాక్షేత్రంలో ఇచ్చిన హామీలు ఒక్కటైన నెర వేర్చారా అని ప్రశ్నించారు. ఫిబ్రవరి 15న ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం జగనన్నా కాలనీలో నుండి మొదలుపెడితే తాను కూడ ప్రచారం మొదలుపెడుతానని అన్నారు. రామేశ్వరం ప్రాంతాలలో రౌడీయిజం రాజ్యమేలుతుందని అయినా ఈ ప్రాంత టిడిపి నాయకులు కార్యకర్తలు ఏమాత్రం భయపడకుండా ఉత్సాహంగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్నందుకు ఆయన అభినందనలు తెలిపారు. బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి : డీఎస్పీ

ముద్దనూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని జమ్మలమడుగు డీఎస్పీ యశ్వంత్ అన్నారు. మంగళవారం రాత్రి ముద్దనూరు పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును సీఐ దస్తగిరిని అడిగి తెలుసుకున్నారు. వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఫ్యాక్షన్ గ్రామాలు, నేర చరిత్ర కలిగిన వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. నేరాలను అడ్డుకట్ట వేయాలని, శాంతి భద్రతల పర్యవేక్షణకు కృషి చేయాలని తెలిపారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని అన్నారు. బాల్య వివాహాలు, దిశ యాప్, మహిళలపై జరిగే నేరాలు, ఆన్‌లైన్ సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బంది సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో సీఐ దస్తగిరి, ఎస్ఐ మైనుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారుల భవిష్యత్తు అంగన్‌వాడీలదే

రైల్వేకోడూరు రూరల్ ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



చిన్నారుల భవిష్యత్తు అంగనవాడీలపై ఉందనీ, వారి బాగోగులు అంగన్‌వాడీలు శ్రద్ధగా పని చేయాలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీని వాసులు అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో నూతనంగా ఎంపికైన నలుగురు అంగన్‌వాడీలకు సంబంధిత అధికారి ద్వారా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీలకు చిన్నారుల భవిష్యత్ కోసం చక్కటి ఆహారాన్ని, ఆట వస్తువులను విరివిగా అందజేస్తున్నదనీ, అంగన్‌వాడీలు బాధ్యతగా పని చేయా లని తెలిపారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో అంగన్‌వాడీల నియామకాన్ని నిష్పక్షపాతంగా జరిపినట్లు ఆయన పేర్కొన్నారు. అంగన్‌వాడీలు పూర్తి స్థాయిలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని గర్భిణీలు, చిన్నారులకు అందజేసి బాధ్య తగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవ సాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, రైల్వేకోడూరు ఉపమం డలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారాజరెడ్డి, ఉపసర్పంచ్ శివసాయి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో నలంద విద్యార్థుల ప్రతిభ

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో స్థానిక నలంద జూనియర్ కళాశాలకు చెందని ఇద్దర విద్యార్థులు ప్రతిభ చాటారు. పవాజ్‌ఖాన్ 75శాతం మార్కులు సాధించగా బ్లెసన్ అనే విద్యార్థి 88శాతం మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. తమ కళాశాల విద్యార్థులకు మంచి మార్కులు రావడం పట్ల డాక్టర్ జియన్ నాయుడు, ప్రిన్సిపల్ బి.వి. నరసయ్య మంగళవారం అభినందించారు.

## కూచివారిపల్లెలో చోరీ

### రూ. 10లక్షల విలువైన బంగారు, నగదు



రాజంపేట పట్టణానికి సమీపంలోని కూచివారిపల్లె గ్రామంలో మంగళవారం పట్టపగలు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు యువకులు చోరికి పాల్పడ్డారు. గ్రామంలోని మోహన్‌బాబు, పూర్ణిమ దంపతుల ఇంట్లో వివాహ కార్యక్రమం ఉంది. వివాహానికి సంబంధించి 150 గ్రాముల బంగారు నగలు తెచ్చి ఇంట్లో పెట్టారు. మంగళవారం సరుకులు తెచ్చుకునేందుకు బజారుకు వెళ్లి వచ్చే లోపు ఇంట్లోని బంగారు, లక్ష నగదు దోచుకెళ్లారు. పక్కనే ఉన్న ఆటో డ్రైవర్ రెడ్డెయ్య ఇంట్లో సుమారు ఆరుతులాల బంగారు చోరికి గురైనట్లు బాధితుడు తెలిపారు. బాధితుల ఫిర్యాదుల మేరకు సిఐ మద్దయ్య ఆచారి రెండు ఇళ్లను పరిశీలించారు. ముందుగా రెడ్డెయ్య ఇంట్లో చోరి చేసి తర్వాత మోహన్‌బాబు ఇంట్లోకి గోడదూకి లోపలికి ప్రవేశించి చోరీ చేసినట్లు గుర్తించారు. పగలేచోరీ జరగడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సీఐ మద్దయ్య తెలిపారు.

## అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ముద్దనూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు గ్రామానికి చెందిన సుంకన్న 40 మద్యం సీసాలను ఉప్పలూరు గ్రామంలో మంగళవారం అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైన అక్రమ మద్యం తరలించిన, నిల్వ చేసి ఉంచిన అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మైనుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ ఓబులేసు, కానిస్టేబుల్ సురేంద్ర రమేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు రాజంపేట విద్యార్థి ఎంపిక

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



రాజంపేట పట్టణం శ్రీసాయి విద్యాలయం విద్యార్థి మనుబోలు వెంకటసాయి రోహిత్ రూపొందిం చిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. సోమవారం రాయచోటిలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో మొత్తం 45 ప్రాజెక్టులు ప్రదర్శించారు. వీటిలో రాష్ట్రస్థాయికి 21ప్రాజెక్టులు ఎంపిక చేశారు. అందులో వెంకట సాయి రోహిత్ ప్రాజెక్టు ఉంది. మంగళ వారం శ్రీసాయి విద్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందనసభలో వెంకటసాయి రోహిత్‌ను డాక్టర్ బాలరాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినం దించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

## అనాథ మృతదేహాలకు అంతిమ సంస్కరణలు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీలో నాగమ్మ(55) అనే వృద్ధురాలు లారీ యాక్సిడెంట్‌లో మరణించగా అంత్యక్రియలు చేయడానికి బంధువులు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణ్‌రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మంగళవారం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్క రణలు నిర్వహించారు. స్థానిక ప్రొద్దుటూరులోని శ్రీరాములపేటలో నివా సం ఉంటున్న కొత్తమిద్దె నారాయణమ్మ(80) అనే వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంత్యక్రియలు నిర్వహించడానికి బంధువులు ఎవరు లేకపోవడంతో స్థానికులు మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వెంటనే స్పందించి అన్ని తామై ఇరువురి అనాథ మృతదేహాలకు హిందూ సంప్రదాయం ప్రకారంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణ్‌రావు, దస్తగిరి, అహమద్‌హుస్సేన్, కృపఅగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు, రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మండలంలో బాబూ స్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ

జమ్మలమడుగు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



జమ్మలమడుగు మండలం గడికోట, నర్సోజికొట్టాల గ్రామాల్లో మంగళ వారం బాబూ స్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారని తెలిపారు. ఇందులో భాగంగా మంచి పథకాలు పొందుపరచడం శుభ పరిణామమన్నారు. మహిళలకు, చిన్నారులకు, యువతకు అన్ని వర్గాల వారికి మేలు జరిగే పథకాలు ఏర్పాటు చేయడం జరిగిందని వచ్చే ఎన్నికల్లో ఆ పథకాలు అమలు జరగాలంటే చంద్రబాబునాయుడును సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాత్ర డైరెక్టర్‌కు హార్సిలీ హిల్స్‌లో స్థలమా

### – మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్

బి.కొత్తకోట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తన స్వార్థం కోసం ప్రతిపక్షాలను నైతి కంగా విమర్శించడానికి ప్రయోగించిన యాత్ర–2 డైరెక్టరుకు హార్సిలీహిల్స్‌లో స్థలం ఎవడబ్బ సొమ్మని కేటాయించారని మాజీ ఎమ్మె ల్యే జి.శంకర్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. ఈ విషయమై మంగళ వారం ఆయన రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక నాయకులతో కలిసి పర్వీన్ తాజ్, టీడీపీ, జనసేన నాయకులతో కలిసి జ్యోతి చౌక్‌లో రాస్తారోకో, దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే తంబళ్ల పల్లె ఎమ్మెల్యే భారీగా భూ ఆక్రమణలతో పాటు ఇసుక దందా, మైనింగ్ మాఫియాతో కోట్లు కొల్లగొట్టాడని ఇది చాల దన్నట్లు ఏకంగా సీఎం తంబళ్లపల్లె భూములపై కన్నేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో వైకాపా ప్రభుత్వ పాలనలో అన్ని రకాలుగా నాయకులు దోపిడీకి పాల్పడ్డారని ఈ విషయం ప్రజలు గమనిస్తు న్నారని మీరు చేసే అవినీతి అక్రమాలను రాబోయే ఎన్నికల్లో ప్రజలు చెంప చెల్లుమనే తీర్పుతో తరిమికొడతారని హెచ్చరించారు. పర్వీన్‌తాజ్ మాట్లాడుతూ తెదేపా హయాంలో హార్సిలీహిల్స్‌ను అభివృద్ధి చేసి క్రీడా ప్రాంగణాలకు స్థలం కేటాయిస్తే వైకాపా ప్రభుత్వం తన స్వార్థ ప్రయోజనాల కోసం యాత్ర–2 డైరెక్టరుకు అప్పనంగా భూములు కేటాయిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని తగిన బుద్ధి చెబుతారని మండిపడ్డారు. అనంతరం ర్యాలీ చేపట్టి వైకాపా ప్రభుత్వ వ్యతిరేక విధానాలతో పాటు ఎమ్మెల్యే అక్రమాలపై వ్యతిరేక నినాదాలు చేస్తూ బి.కొత్తకోట నగర పంచాయతీలో హోరెత్తించారు. ఈ ధర్నా కార్యక్రమంలో మండలంలోని తెదేపా నాయకులు పోల్, కోఆర్డినేటర్ కుడుము శ్రీనివాసులు, మండల టీడీపీ కార్యదర్శి దేవరింటి కుమార్, షఫీ, ఉల్క్, సుకుమార్, మోటుకు శివ, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు సమ్మెకు సిద్ధం

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఈనెల 14 నుంచి ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమని ఏపీజేఏసీ వైఎస్ఆర్ కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, ఏపీఎన్‌జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్‌లు పేర్కొన్నారు. నాలుగున్నర సంవత్సరా లుగా ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు ప్రభుత్వా నికి ఎంతగా సహకరిస్తు న్నప్పటికీ ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోవ డంతో పోరుబాట పట్టక తప్పలేదన్నారు. మంగళవారం కడపలో వారు మాట్లా డుతూ డిమాండ్ల సాధనకై 14 నుంచి 27 వరకు తాలూకా, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉద్యమం కార్యాచరణను రూపొందించినట్లు వెల్లడించారు. కార్యక్రమం లో జేఏసీ నాయకులు, ఏపీఎన్‌జీజీవో, జిల్లా నాయకులు తిమ్మారెడ్డి, నిత్య పూజయ్య, ఇరిగేషన్ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసులు, సెరికల్చర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరామరాజు, ఎన్‌సీసీ జోనల్ సెక్రటరీ రాజగోపాల్‌రెడ్డి, వెటర్నరీ అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు నాగార్జున, నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గౌరీ, జ్యోతి, మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, జిల్లా ఎన్‌జీవో నాయకులు శ్రీనివాసులు, నరేంద్ర, బాల పుల్లయ్య, సిటీ కార్యదర్శి సైలేశ్వర్‌రెడ్డి, పద్మనాభరావు, సిటీ మహిళా కన్వీనర్ ఏకే పద్మజ, జిల్లా పెన్షనర్ల అసోసియేట్ అధ్యక్షులు రాధాకృష్ణ, సుబ్బు, కృష్ణ పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

దువ్వూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



మండల కేంద్రమైన దువ్వూరుకు చెందిన కూరగాయల వ్యాపారం చేసే రాముడు ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రం ప్రారంభించారు. స్థానిక పోలీసు నివాస సముదాయంలో ఈ చలివేంద్రాన్ని ఏఎస్పై భూషణం, ప్రముఖ వైద్యుడు తిరుమలరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూరగాయల వ్యాపారం చేసే రాముడు మంగళవారం అన్నదానం చేస్తున్నాడని అందులో భాగంగా చలివేంద్రం కూడా ఏర్పాటు చేయడం సంతోషదాయక మన్నారు.

## టీడీపీలోకి 20 కుటుంబాలు చేరిక

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



కడప నగరంలో ద్వారకా నగర్‌లో శ్రీనివాసరెడ్డి నివాసంలో మంగళవారం స్వచ్ఛందంగా తెదేపాలో చేరారు. 25వ డివిజన్ కోఆపరేటీవ్ కాలనీకి చెందిన 20 కుటుంబాలు చేరడంతో ఆయన వారిని పార్టీ కండువాలు వేసి ఆహ్వానిం చారు. పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాల్లో గోల్‌మాల్

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న ప్రముఖ హెచ్‌ఎం హైస్కూల్లో ఉపాధ్యాయుల మధ్య విబేధాలు తారా స్థాయికి చేరడంతో ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాల్లో పొత్తులు కుదరక కొందరు హైకోర్టును ఆశ్రయించి న్యాయబద్ధంగా ఉపా ధ్యాయ నియామకాలు జరగాలని యోచించారు. అయితే వీటికి విరుద్ధంగా కొంత మంది ఉపాధ్యాయులు నియామకాలకు కోర్టు ఆదేశాలు లెక్క చేయకుండా అంతా మా ఇష్టం అన్న చందంగా ఇక్కడ నియామకాలలో గందరగోళం ఏర్పడే పరిస్థితి దాపురించింది. కొద్ది రోజుల్లో జరగబోయే రాత పరీక్షల్లో కూడా మాస్ కాపీయింగ్ జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. జిల్లా విద్యా ఉన్నతాధికారులు చొరవ చూపి ఇక్కడి పరిస్థితిని అదుపు చేసి చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



మండలంలోని రవీంద్రనగర్ మర్రిమాను వద్ద మంగళవారం నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని వెనక నుంచి వచ్చిన బొలెరో వాహా నం ఢీకొనడంతో విజయ్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. మద్దిరేవుల పంచాయతీ లోని జీఎంఆర్ కాలనీకి చెందిన విజయ్ అనే వ్యక్తి పని మీద లక్కి రెడ్డిపల్లెకు వచ్చి వెళ్తుండగా మర్రిచెట్టు వద్దకు వచ్చే సరికి విజయ్‌కి ఫోన్ రావడం తో బైకును నిలిపి ఫోన్‌లో మాట్లాడుతుండగా వెనక నుంచి వచ్చిన వాహనం బైకును ఢీకొట్టడంతో ముందు అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు లేకపోవడంతో ఓ నర్సు చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రిమ్స్‌కు క్షతగాత్రుని బంధువులు తరలించారు.

## అదుపు తప్పి ట్రాక్టరు బోల్తా

### – డ్రైవర్ దాసప్ప దుర్మరణం



బి.కొత్తకోట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ట్రాక్టరు డ్రైవరుగా జీవనం సాగించే నిరుపేద దాసప్ప ఇసుక తరలిస్తూ ట్రాక్టరు అదుపు తప్పి మోరీకి ఢీకొని ప్రమాదానికి గురైన సంఘటన బి.కొత్తకోట మండలంలో చోటు చేసుకుంది. బి.కొత్త కోట మండలం గుమ్మసముద్రం పంచాయతీ బుచ్చిరెడ్డిగారిపల్లెకు చెందిన కోడికూతల దాసప్ప(45) సుబ్బలక్ష్మిది నిరు పేద కుటుంబం. వారికి సంతానం లేక ఇతని భార్య సోదరి కుమార్తెను పెంచు కుంటున్నారు. దాసప్ప జీవనోపాధి కోసం ట్రాక్టరు డ్రైవరుగా స్థిరపడి జీవనం సాగించేవాడు ఈ కోవలో మంగళ వారం బడికాయలపల్లి చెరువు నుంచి ఇసుకను ట్రాక్టరులో నింపుకొని బి.కొత్తకోటలో దించి ఖాళీ ట్రాక్టరుతో చలి మామిడి మార్గంలో సొరుపువారిపల్లె వద్ద వస్తుండగా అచ్చమ్మ కనం వద్ద ప్రమాదవశాత్తు కల్వ ర్టును ఢీకొని కిందపడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. దాసప్ప మృతితో ఆయన భార్య సుబ్బ లక్ష్మి, పెంపుడు కుమార్తెలు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇక మూకు దిక్కె వరు దేవుడాని రోధించడం పలువురిని కంటతడి పెట్టించింది. ప్రభుత్వం దాసప్ప కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## జాతీయ మహిళా దినోత్సవం వేడుక

కడప ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ప్రభుత్వ పురుషుల కళాశాలలో మహిళా సాధికారత విభాగము, ఎన్ఎస్ఎస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సరోజినీ నాయుడు జన్మదినాన్ని పురస్క రించుకొని జాతీయ మహిళా దినోత్సవం వేడుక జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్రనాథ్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ సరోజినీ నాయుడు సేవలను కొనియాడారు. స్వాతంత్ర పోరాట యోధురాలిగా రచయితగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తొలి మహిళా ప్రెసిడెంట్‌గా తొలి మహిళా గవర్నర్గా సరోజినీ నాయుడు పటిమను వివరించి తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ హక్కుల కోసం పోరాడుతూ మంచి పౌరులుగా తమను తాము మలుచుకోవాలని విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో సీనియర్ లెక్చరర్ శివపార్వతి కన్వీనర్ డాక్టర్ కల్పన కో కన్వీనర్ రాజేశ్వరి డాక్టర్ సావిత్రి అనిత రాధిక రేణుక సునీత ఇతర మహిళా అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ నాగరాజు శివరామకృష్ణ పాల్గొన్నారు

## జిల్లా పోలీస్ చీఫ్ పిఆర్ఓగా ఇన్‌స్పెక్టర్ రాజా ప్రభాకర్ నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్

కడప ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



కడప ఫిబ్రవరి 13: జిల్లా పోలీస్ శాఖ చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (చీఫ్ పి.ఆర్వో)గా ఇన్స్పెక్టర్ బి. రాజా ప్రభాకర్‌ను నియమిస్తూ జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా, సోషల్ మీడియాను నిరంతరం పర్యవేక్షించడం తో పాటు పోలీస్ శాఖకు మీడియాకు మధ్య వారధిలా రాజా ప్రభాకర్ వ్యవహ రించ నున్నారు. మీడియా మిత్రులు ఏదైనా అంశానికి సం బంధించి స్పష్టత, వాస్తవమో.. కాదో నిర్ధారించ కోవడానికి చీఫ్ పి.ఆర్వో మొబైల్ నెంబర్ 86888 30041కు ఫోన్ చేసి తెలుసుకోవాలని మీడియా మిత్రులకు ఎస్.పి సూచించారు.

## 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు

కడప లీగల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

కడప నగరం నాగరాజుపేటలో గల కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో మంగళవారం రవాణా శాఖ ఏర్పాటు చేసిన 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబాఫకృద్దీన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ప్రజా రవాణాలో మహిళలకు రహదారి భద్రత, బస్సులలో మహిళల సీట్ల ప్రాధాన్యత తదితర అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్టర్ కమిషనర్ మీరా ప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ ఈఈ వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నసీం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, కళాశాల ప్రిన్సిపల్ సలీంబాషా, లెక్చ రర్లు, డ్రైవర్లు, ఎన్జీవోలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

**ఇంటి పేరు మార్పు**

చెరుకూరి బాష(పాతపేరు) తండ్రి చెరుకూరి చెన్నయ్య, ఇం.నెం. 7-1, ఐసిడిఎస్ ఆఫీసు దగ్గర, రాజులకాలనీ, టి. సుండుపల్లె రోడ్డు, చెన్నముక్కపల్లి, రాయచోటి (మం), అన్నమయ్య జిల్లా. మా ఇంటి పేరు చెరుకూరు బాషగా మార్చబడినది గమనించగలరు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– సీఐ ఆర్.మోహన్**

కలికిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



సైబర్ నేరాలపై గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలికిరి సీఐ ఆర్. మోహన్ ప్రజలకు సూచించారు. మంగళవారం సాయంత్రం కలికిరి పంచాయతీ మాదిగపల్లె గ్రామాన్ని సీఐ సందర్శించి గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు తలెత్తితే పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలన్నారు. అక్కడ పరిష్కారం కాకపోతే నేరుగా తమను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. అలాగే సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా కొత్త వ్యక్తులు సంచరిం చినా, అసాంఘిక కార్యక్రమాలు జరిగినా తక్షణమే పోలీసులకు గ్రామస్థులు సమాచారం తెలపాలన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, కానిస్టేబుళ్ల నాగభూషణం, చైతన్య, హోంగార్డు నిజాముద్దీన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:




తంబళ్లపల్లె మండలంలోని ముగ్గురు విద్యార్థులు రాయచోటిలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయం. కన్నెమడుగు హైస్కూలుకు చెందిన 10వ తరగతి విద్యార్థిని కార్తీక మొక్కల నర్సరీలలో మొక్కలను సంరక్షించే పద్ధతులపై కార్తీక తెలియజేసిన ప్రాజెక్టు, అదే పాఠశాలలో చదువుతున్న సుమంత్ సూర్యరశ్మిని కేంద్రీకృతం చేసి ఆ శక్తిని ఉపయోగించుకొని నీటిని వేడి చేసి ప్రాజెక్టు మరియు బీసీ రెసిడెన్సియల్ పాఠశాలకు చెందిన విద్యార్థి రాజశేఖర్ నాయక్ సైకిల్ అగ్రికల్చర్ స్ప్రేయర్ ప్రాజెక్టుతో మొత్తం ముగ్గురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కన్నెమడుగు విద్యార్థులకు గైడ్‌గా శాస్త్రి, రాజశేఖర్ నాయక్, గైడ్‌గా ఆజాద్, నాగలక్ష్మి, వెంకటరమణలు వ్యవహరించారు. ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు ఎంపిక కావడంపై ఎంఈవోలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, మండల స్థాయి అధికారులు, పాఠశాల అధ్యాపక బృందం ప్రశంసలతో ముంచెత్తారు. వారు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తంబళ్లపల్లె మండలానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.

## పది ఇచ్చి వంద దోచేస్తున్న ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి

**టిడిపి రాజంపేట అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్**

మదనపల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :




రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సామాన్యులను ఇబ్బందులను పెడుతున్న ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని టిడిపి రాజంపేట అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ కోరారు. మంగళవారం పట్టణంలోని నటిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో పలు పథకాల పేరుతో రూ.10లు ఇచ్చి రూ.100లు దోచేస్తుందని తెలిపారు. నిత్యవసర సరుకులు వంటగ్యాస్, నూనె, పెట్రోల్, డీజల్ వంటి వస్తువుల ధరలు పెరిగిపోయాయని, కరెంటు, బస్సు చార్జీలను పెంచినట్లు గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకంలో దాదాపు రూ.500కోట్లు పక్కదారి పట్టించి అవుట్‌సోర్సింగ్: ఉద్యోగస్తులకు జీతాలు సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓటురూపంలో వైసిపి ప్రభుత్వానికి బుద్దిచెప్పి ఇంటికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామచంద్రనాయుడు, రెడ్డప్ప, బొంత మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షునిగా వెంకటరమణారెడ్డి

మదనపల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



జిల్లా లీగల్‌సెల్ అధ్యక్షునిగా తొట్లి వెంకటరమణారెడ్డిని నియమించడంతో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిసాహెబ్, సురేంద్రరెడ్డిలు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తామన్నారు. మదనపల్లె బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్‌రఫి, శామీర్, జిల్లా ఎస్‌సిసెల్ ఉపాధ్యక్షులు రవీంద్ర, చల్లానాని, ఈశ్వరమ్మ, బయ్యారెడ్డి, అమీర్‌జాన్ పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలే జనసేనకు ఆదరణ

**నియోజకవర్గ నాయకులు రామాంజనేయులు**

మదనపల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలే జనసేన, తెలుగుదేశం పార్టీలను ఆదరిస్తాయని నియోజకవర్గ నాయకులు శ్రీరామరామాంజనేయులు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనితలు తెలిపారు. మంగళవారం వారు పట్టణంలోని ఎస్‌బిఐకాలనీ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. తొలుత రాష్ట్ర కమిటీ సభ్యులు దారం అనిత ఆధ్వర్యంలో టిడిపి, జనసేన ఉమ్మడిగా పోటీ చేసే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో మార్పు జరిగితేనే ప్రజలకు అన్ని విధాల న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్, కొనిదల శంకర్‌బాబు, కోట కొండ చంద్రశేఖర్, ఆకుల శంకర, అశ్వర్థరాయల్, ధరణి, కుమార్, సోనూ, సుప్రీం హర్షం, నవాజ్, పద్మావతి, జనసేన, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాత్ర డైరెక్టర్‌కు హార్సిలీహిల్స్‌లో భూమిని ఇవ్వరాదు

**సిపిఐ, టిడిపి, జై భీమ్ భారత్ పార్టీ నాయకులు**

మదనపల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



యాత్ర-2 చిత్రం డైరక్టర్‌కు హార్సిలీహిల్స్‌లో రెండు ఎకరాల భూమిని కేటాయించరాదని సిపిఐ, టిడిపి, జైభీమ్ భారత్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మంగళవారం సిపిఐ నాయకులు మురళి, టిడిపి బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్, జైభీమ్ భారత్ పార్టీ నాయకులు కోనభాస్కర్‌లు మాట్లాడుతూ హిల్స్‌లో ఇప్పటికే ఈ స్థలాన్ని క్రీడా శిణణ కోసం కేటాయించారని అలాంటి విలువైన భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని చూడడం సభబు కాదన్నారు. జేసి మాట్లాడుతూ మాకు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేవని ఎలాంటి అపోహాలు పెట్టుకోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాపతి నేషనల్ ఫైటర్, నాయకులు రాజారెడ్డి, వెంకటేష్, సదాశివ తదితరులు పాల్గొన్నారు.

## అనాధులకు భోజన ప్యాకెట్లు పంపిణీ

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



అనాధులను ఆదుకోవడం మహాకార్య పౌండేషన్ ముందుంటుందని పౌండర్ పూర్ణిమ అన్నారు. మంగళవారం హనుమాన్ కుక్కింగ్ క్యాటరింగ్ సుందర్ సహకారంతో భోజన ప్యాకెట్స్‌ను రోడ్డుమీద ఉన్న అనాధలకు, వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్ణిమ మాట్లాడుతూ సేవ చేయడమే దైవ సేవగా భావిస్తూ పలు రకాలైన సేవలకు దాతలు ముందుకు రావాలన్నారు.

## నీటిసంపులో పడి బాలుడు మృతి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు నీటిసంపులో పడి రెండేళ్ళ బాలుడు మృతి చెందిన విషాదకర ఘటన మదనపల్లెలో మంగళవారం జరిగింది. స్థానిక బెంగుళూరు రోడ్డులోని చిప్పిలిలో ఉంటున్న ఓ కుటుంబం బాలున్ని ఇంటి వద్ద వదిలేసి కూలీపనులకు వెళ్ళింది. ఈ పిల్లవాడు ఆడుకుంటూ వెళ్ళి పక్కనే పక్కనే నీటి సంపులో పడ్డాడు. ఇంటియజమాని బాలుబడిని వెంటనే జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



మదనపల్లె పట్టణంలో మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. తాలూకా సిఐ శేఖర్ వివరాల మేరకు వలసపల్లెకు చెందిన హోంగార్డ్ క్రిష్ణయ్య బైకుపై మదనపల్లెకు బయలుదేరారు. మార్గమధ్యలో బసినికొండ వైజంక్షన్ వద్ద గుర్తు తెలియని వాహనం అయనను ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడడంతో అక్కడికక్కడే చనిపోయాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## బిజెపి పట్టణ అధ్యక్షునికి సన్మానం

మదనపల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



బిజెపి పట్టణ అధ్యక్షుడు భర్నేపల్లి రవికుమార్‌ను మంగళవారం పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఈ నేపథ్యంలో సీనియర్ నేత రవికుమార్‌ను రెండవసారి పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ అన్నమయ్యజిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సొసైటికాలనీలోని రాజంపేట పార్లమెంటు కార్యాలయంలో రవికుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బర్నేపల్లి రవికుమార్ తొలినుంచి పార్టీలో కొనసాగుతున్నారని తెలిపారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవిని అప్పగించిన బిజెపి అగ్రనేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో ఎంతో నిబద్ధత, బాధ్యతగా పనిచేసి మదనపల్లెలో బిజెపి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లి ప్రశాంత్, ఆకుల క్రిష్ణమూర్తి, భగవాన్, క్రిష్ణయ్యవర్మ, పూల నాగరాజు, వేనుగోపాల్, పిల్లస్వామినాయక్, అజంతుల్లాఖాన్, బాలసుబ్రమణ్యం యాదవ్, ప్రేమచంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



జిల్లా ఆసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి(55) మృతి చెందిన సంఘటన సోమవారం అర్ధరాత్రి జరిగింది. వాల్మీకిపురం సమీపంలోని సుమారు 55ఏళ్ళ వయస్సు కలిగిన వ్యక్తి మద్యం మత్తులో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల సమాచారంతో 108లో వాల్మీకిపురం కమ్యూనిటి హెల్త్‌సెంటర్‌కు తరలించారు.మెరుగైన చికిత్సల కోసం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి బాధితున్ని తరలించారు. ఇక్కడ వైద్యులు వైద్యం అందిస్తుండగా పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. మృతుడు నలుపురంగు ప్యాంటు, అడ్డచారల అకుపచ్చని టీషర్టు దానిపై క్రీం కలర్ స్వెటర్ దరించి ఉన్నాడు. మృతదేహాన్ని గుర్తించగలిగిన వారు మదనపల్లె రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

## ఎవరైతే ఓపీఎస్ అమలు చేస్తారో వారికే ఓటు

పీలేరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః



రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎవరైతే ఓపీఎస్ అమలు చేస్తారో వారికే మా ఓటు వేస్తామని నిర్ణయించి అందుకు అనుగుణంగా గోడ పత్రికను మంగళవారం పీలేరు యూటీఎఫ్ నాయకత్వం ఆవిష్కరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు నేను వచ్చిన తరువాత సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్ అమలు చేస్తానని ఇచ్చాపురం నుంచి కుప్పం వరకు అన్ని సమావేశాల్లో కూడా చెప్పడం జరిగింది. చివరికి దాన్ని మోసం చేయడానికి సీపీఎస్ బదులు జీపీఎస్ అని ఏవేవో పనికిమాలినవి జనాలను మోసం చేసే కార్యక్రమాన్ని చేశారు. కాబట్టి రాబోయే ఎన్నికల్లో ఉద్యో ఉపాధ్యాయులందరూ కూడా ఓపీఎస్ అమలు చేసే పార్టీకి ఓటు వేయాలని నిర్ణయించడం జరిగింది. ఆవిధంగా ఉద్యోగులకు జరిగినటువంటి అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వారికి ఉన్న అధికారాలతో అణచివేయడానికి ప్రయత్నం చేసిన ఏమాత్రం జంకకుండా యూటీఎఫ్ నాయకత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని రాష్ట్ర నాయకులు సదాశివరెడ్డి అన్నారు. శివారెడ్డి, అక్రంబాషా, చంద్రశేఖర్, రాధాకష్ణ, కష్ణమూర్తి, సుబ్రమణ్యం, మస్తాన్, వెంకటరమణ, సుధాకర్, మునిరెడ్డి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి

రాయచోటి, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త :



ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని నూతన జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాశ్‌రెడ్డికి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. మంగళవారం రాయచోటిలో ఎమ్మెల్యేని గౌరవప్రదంగా నూతన డిఇఒ కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో మంచి విద్యాబోధన అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపేలా కృషి చేయాలన్నారు. పదవ తరగతి పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఆయనను కలిసిన వారిలో ఎడి ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రక్షిత మంచినీటి బోరుకు కొత్త మోటారు ఏర్పాటు

**– మంచినీటి సమస్య పరిష్కారం**

కలికిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పాత హరిజనవాడలో ఇటీవల మంచినీటి సమస్య పరిష్కారం కోసం వేసిన రక్షిత మంచినీటి బోరుకు స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి గాయత్రిలో కొత్త మోటారు ఏర్పాటు చేసి మంచినీటి సమస్యను పరిష్కరించారు. పాత హరిజనవాడలో మంచినీటి సమస్య తలెత్తడంతో స్థానిక సర్పంచ్ ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులలో కొత్తగా రక్షిత మంచినీటి బోరు ఏర్పాటు చేసి కొత్త మోటారు అమర్చడం జరిగింది. దానికి ఇది వరకే విద్యుత్తు సర్వీసు కోసం దరఖాస్తు చేయడం జరిగింది. గ్రామంలో 310 కుటుంబాలకు పైగా జీవిస్తున్నారు. వేసవిలో మంచినీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు కొత్త బోరు వేయడం, ఆ బోరుకు మోటారు అమర్చడం జరిగింది. దీంతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది.

## బాల్యవివాహాలు ప్రజా సంక్షేమానికి అవరోధాలు

**డాక్టర్ రమేష్‌రెడ్డి**

పీలేరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్తః



బాల్యవివాహాలు ప్రజా సంక్షేమానికి అవరోధాలని డాక్టర్ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం తలపుల పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి రమేష్‌రెడ్డి వలస కూలీలకు హితవు పలికారు. బండ్లవంక, బోడుమల్లువారిపల్లె పరిసర ప్రాంతాల్లో ఇటుకలు తయారుచేసే ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీలు, కిశోర్ బాలికలకు ఆరోగ్య పరీక్షలు ఆరోగ్య సూచనలు సలహాలిచ్చారు. డాక్టర్ రమేష్‌రెడ్డి వారి నివాస ప్రాంతాల్లో బాల్యవివాహాలు అనర్థాలు అంశంపై డాక్టర్ వారి సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు వల్ల వ్యక్తులు , కుటుంబం అటు సమాజానికి తీరని నష్టం వాటిల్లుతుందని ముఖ్యంగా ఆడబిడ్డ బాల్య దశను, బాల్య హక్కులను చదువును కోల్పోతారని చిన్న వయస్సులో గర్భం దాల్చడం రక్తహీనత, మాత శిశు మరణాలకు దారితీయడం లాంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. కావున అందరం బాల్య వివాహ చట్టానికి చేయూత నిచ్చి బాల్య వివాహాలు ఆపుదామన్నారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఈ కొండయ్య, కుసుమ, రేణుక, భార్గవి, రాజేశ్వరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డిబాషా మృతి పార్టీకి తీరని లోటు

పీలేరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మండల కోఆప్షన్ సభ్యులు రెడ్డిబాషా మృతి పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం రెడ్డిబాషా అనారోగ్యంతో మతిచెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మంగళవారం రెడ్డిబాషా నివాసానికి చేరుకుని రెడ్డిబాషా మతదేహం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. రెడ్డిబాషా పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివద్ధికి ఎంతో కషిచేశాని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మైనారిటీ కార్పోరేషన్ ఛైర్మన్ ఇక్బాల్ అహ్మద్, మండల అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచి జీనత్ షఫీ, నాయకులు హబీబ్‌బాషా, స్టాంపుల మస్తాన్, ఎన్‌వి.చలపతి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 19న అతిధి అధ్యాపకుల ఎంపిక

మైదుకూరు పిబ్రవరి 13, ప్రభాత వార్త :

మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్సు,కంప్యూటర్ సైన్సు, మరియు కంప్యూటర్ అప్లికేషన్స్ సబ్జెక్టులను బోధించుటకు అతిధి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.నారాయణరెడ్డి తెలిపారు.ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు పోస్టు గ్రాడ్యుయేషన్‌లో సంబంధించిన సబ్జెక్టు నందు 50శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులు అని తెలిపారు.పీహెచ్డీ,నెట్,సెట్ పూర్తిచేసిన వారికి మరియు భోధన అనుభవం ఉన్నవారికి అధిక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 19వ తేదిన మధ్యాహ్నం 2గంటలకు ఒనిపెంట రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆఫీసుకు తమ యొక్క ఒరిజినల్ సర్టిపికెట్లతో నేరుగా హాజరు కావాలని తెలిపారు.అభ్యర్థులకు డెమో ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు.ప్రభుత్వ నిబంధనల మేరకు నెలలో బోధించే పని గంటలను అనుసరించి జీతం ఇవ్వబడునని తెలిపారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించండి

**అర్బన్ సిఐ ఎ.పి.మస్తాన్**

మైదుకూరు పిబ్రవరి 13, ప్రభాత వార్త :




మైదుకూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఆటోల ద్వార తలెత్తకుండా చూడవలసిన భాద్యత ఆటోడ్రైవర్లు మరియు ఒనర్లదేనని మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ.పి మస్తాన్ కోరారు. మంగ్లవారం డిఎస్పి వంశీధర్ గౌడ్ ఆదేశాల మేరకు మైదుకూరు పట్టణంలో గల ఆటో డ్రైవర్లందరిని స్తానిక పోలీస్టేషనుకు పిలిపించి సమావేశం ఎర్పాటు చేశారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, ఆటోలను వారికి కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే నిలుపుకుంటూ పట్టణంలోట్రాఫిక్ సమస్య లేకుండా ఉండేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై రాజ రాజేశ్వర్ రెడ్డి సిబ్బంది పాల్గోన్నారు.

## వేపులబైలులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



పీలేరు, ఫిబ్రవరి 13ప్రభాతవార్తః

మండలంలోని వేపులబైలు పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో తెదేపా జాతీయ కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డితో కలిసి బెజవాడ దినేష్ గడప గడపకు తిరిగి ప్రచారం చేయడం జరిగింది. రానున్న సార్వత్రిక ఎన్నికలలో పీలేరు నియోజకవర్గంలోజనసేన తెదేపా ఉమ్మడి అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవడానికి జనసేన సైనికులు తెలుగు తమ్ముళ్ల ప్రతి ఒక్కరు అహర్నిశలు కష్టపడి పనిచేయాలని కోరారు.

## పేదల కాలనీలలో మౌలిక వసతుల కరువు

బద్వేలు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



పట్టణంలోని పేదల కాలనీలు అయిన జ్యోతిబసు, సుందరయ్య, ఐలమ్మ కాలనీలు ఏర్పడి నేటికి 20 సంవత్సరాలు అయినప్పటికీ మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయా కాలనీ వాసులతో కలిసి సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డునుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో కనీస వసతులైన తాగునీరు, రోడ్డు, రేషన్‌కార్డులు లేక ప్రజలు ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ కాలనీలలో దాదాపు 4వేల కుటుంబాల వారు నివాసం ఉంటున్నారన్నారు. మున్సిపల్ పాలకవర్గం, ప్రభుత్వం గాని వీరి సమస్యలపై స్పందించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. వారి సమస్యలపై స్పందించేది ఒక్క సీపీఎం పార్టీనేనన్నారు. సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు.కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యులు మనోహర్, పట్టణ కార్యదర్శి శ్రీను, కమిటి సభ్యులు మోక్షమ్మ, బ్రహ్మయ్య, అనంతమ్మ, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష, డీవైఎఫ్ఐ నాయకులు చిన్న , సీపీఎం నాయకులు కొండయ్య, ఆంజనేయులు, గుర్రయ్య, మస్తాన్‌బి, రామలక్షుమ్మ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మదరసా నుంచి ఇంటికి వెళతానని కనపడకుండా వెళ్లి సయ్యద్ అమానుల్లా

బద్వేలు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : 3



కడప పట్టణం రవీంద్ర నగర్‌కు చెందిన సయ్యద్ అమానుల్లా (17) అనే విద్యార్థి చదువుకోసం బద్వేలు పట్టణంలోని ముబారక్ కాలనీలో ఉండే మదరసాకు వచ్చాడు. ఆదివారం అమానుల్లా తండ్రి సయ్యద్ యూ సయ్యద్ బుకారి ఫోన్‌చేసి మా అబ్బాయిని ఇంటికి పంపాలని మదరసాలోని ఉపాధ్యాయులను కోరారు. మదరసాలో ఉండే ఉపాధ్యాయులు అమానుల్లాను ఆదివారం ఇంటికి వెళ్లమని అనుమతి ఇచ్చి పంపారు. అయితే అమానుల్లా ఇంటికి వెళ్లకపోవడంతో కంగారు పడ్డ తల్లిదండ్రులు కొడుకు కోసం వేట మొదలు పెట్టారు. అయినప్పటికీ అమానుల్లా ఆచూకి తెలియకపోవడంతో బద్వేలు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అమానుల్లా ఆచూకి తెలిస్తే బద్వేలు సీఐ 9121100626, ఎస్ఐ 9121100627 నంబర్లను సంప్రదించాలన్నారు.

## పారదర్శకత పాటించని ఎయిడెడ్ కళాశాలలు

కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త




పాఠశాల విద్యాశాఖ నిబంధనలలో విరుద్ధంగా నిరుద్యోగుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసిన ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్యాలు ప్రస్తుతం జరుగుతున్న ఎయిడెడ్ ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రతిభ గల నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోందని ఎయిడెడ్ కరస్పాండెంట్‌ల పర్యవేక్షణలోనే ఈ తతంగం జరుగుతోందని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్, జిల్లా విద్యాశాఖాధికారి, డీఈవో అనురాధ చాంబర్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కడప నగరం మాధవరం, మాధవరం-1, ఒంటిమిట్ట మండల పరిధిలో కొండమాచుపల్లె తదితర ఎయిడెడ్ పాఠశాలలకు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులకు భర్తీ చేస్తున్నట్లు వివిధ పత్రికలకు పోస్టులు ఖాళీల సంబంధించి నోటిఫికేషన్లు ఎయిడెడ్ పాఠశాలల కరస్పాండెంట్లు రోస్టర్ పద్ధతి ద్వారా నోటిఫికేషన్లు ద్వారా పత్రికలకు తెలియజేశారని చాలా సంవత్సరాల తరువాత ఎయిడెడ్ పాఠశాలలలో పోస్టులు భర్తీ చేస్తున్న సందర్భంగా ఇదే అదునుగా భావించిన ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్లు, నిరుద్యోగుల నుంచి కోట్లాది రూపాయలు డబ్బులు వసూలు చేశారని వారు ఆరోపించారు. ప్రతిభ గల వారికే భర్తీ అయ్యేటట్లు చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర సహాయ కార్యదర్శి మనోజ్, పీడీఎస్‌యూ నగర నాయకులు సిద్ధు, హేమసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఇన్‌స్పైర్ మానక్ ప్రోగ్రాంలో కలికిరి విద్యార్థి ప్రతిభ

కలికిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లాలో ఇన్‌స్పైర్ మానక్ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాలోని 30 మండలాల నుంచి పాఠశాల విద్యార్థులు పాల్గొని నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం, కలికిరి పంచాయతీ చదివేవాండ్లపల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్థి షేక్ సారూక్ 9వ తరగతి చదువుతున్నాడు. ఈ విద్యార్థి హ్యాండ్ బేస్డ్ మెడికల్ అప్రోచ్ ఫర్ డిసేబుల్ అనే నమూనాను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 242 నమూనాలు ప్రదర్శించారు. వాటిలో కలికిరి ఇందిరమ్మ కాలనీలో ఉన్న చదివేవాండ్లపల్లె పాఠశాల విద్యార్థి సారూక్ నమూనాను ఎంపిక చేసి ఆ విద్యార్థిని రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా స్థాయి అధికారులు ఎంపిక చేయడం జరిగింది. ఇన్‌స్పైర్ మానక్ కార్యక్రమంలో తన ప్రతిభ కనబరిచిన విద్యార్థిని మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంపత్‌కుమార్, ఉపాధ్యాయులు సహదేవయ్య, గైడ్ టీచర్ ఎం.ఉషారాణి, బయాలజీ టీచర్ ఈవీ అరుంధతి, ఉపాధ్యాయురాలు మంగమ్మ, ట్రైనర్ ముబారక్‌లు విద్యార్థిని అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కలికిరి విద్యార్థి ఎంపిక కావడం పట్ల మండలంలోని పలువురు మేధావులు, ప్రజా ప్రతినిధులు గైడ్ టీచర్ ఉషారాణి, బయాలజీ టీచర్ అరుంధతిని పలువురు అభినందించారు.

## ఎన్నారై టీడీపీ రాయలసీమ స్పోక్స్ పర్సన్‌గా చెంచు వేణుగోపాల్‌రెడ్డి

గాలివీడు, ఫిబ్రవరి 13(ప్రభాతవార్త):



సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టీడీపీ వివిధ విభాగాలను సమాయాత్తం చేసే పనిలో నిమగ్నమైంది. దీనిలో భాగంగా ఎన్ఆర్ టీడీపీ యూఎస్ఏ సెయింట్ లూయిస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఉన్న గాలివీడు మండలానికి చెందిన చెంచు వేణుగోపాల్ రెడ్డిని(ఎన్ఆర్ఐ)రాయలసీమ టీడీపీ పార్టీ స్పోక్ పర్సన్‌గా నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లడం చంద్రబాబును మళ్లీ సీఎంని చేయడమే లక్ష్యమన్నారు. ప్రజా సమస్యల మీద ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాల మీద అవగాహన పెంచుకోవటానికి పార్టీ యొక్క సిద్ధాంతాలను, లక్ష్యాలను, విధి విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. కార్యకర్తలు పార్టీకి అండగా నిలబడి.. ప్రజల కష్టాలు, అవసరాలు తెలుసుకొని వారికి నిత్యం అందుబాటులో ఉండి పార్టీ పైన ప్రజలకి నమ్మకం కలిగించి, దాన్ని ఓటు రూపంలో మార్చి, తెలుగుదేశం పార్టీని విజయతీరాలకు చేర్చాలన్నారు. స్పోక్ పర్సన్‌గా నియమించినందుకు పార్టీ అధినాయకత్వం టీడీపీ అధినాయకత్వం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకు, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు, ఎన్నారై టీడీపీ ప్రతినిధులు కోమటి జయరాం, వేమన సతీష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్ఆర్ఐ యుఎస్ఏ టీడీపీ రాయలసీమ మీడియా అధికార ప్రతినిధిగా ఎన్నికైన సందర్భంగా చెంచు వేణుగోపాల్‌రెడ్డికి మండలానికి పలువురు టీడీపీ నాయకులు అభినందనలు తెలియజేశారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

## హోమాలలో పాల్గొన్న ప్రత్యేక ఉభయదాతలు : విశేష సంఖ్యలో కనకదుర్గమ్మవారిని దర్శించుకున్న భక్తులు



బద్వేలు రూరల్ , ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : 20,21,22

పట్టణంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో ఉన్న శ్రీ కనకదుర్గాదేవి ఆలయ ప్రాంగనంలో శ్రీ దుర్గ దేవి సమేత మల్లేశ్వర స్వామి నూతన శివలింగ ప్రతిష్ట మహోత్సవం మంగళవారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. ఆలయ ఇందులో బాగంగా మంగళవారం మహన్యాస పూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, గణపతిహోమం, చండీహోమం నిర్వహించారు. అలాగే మంగళహారతి, వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదములు, సాయంత్రం 5 గంటలనుంచి 8 గంటల వరకు మహాస్నసము, దివ్యాధివాసము, పుష్పాధివాసము, శయ్యాధివాసము, మంగళహారతి,వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవార్లకు వివిధ రకాల ప్రత్యేక పుష్పాలతో, నిమ్మకాయలతో చేపట్టిన అలంకారం పలువురిని ఆకట్టుకుంది. ఆలయానికి వచ్చిన భక్తులు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఆలయ అభివద్ది కమిటి సభ్యులు ముందస్తుగానే ప్రత్యేక చలువపందిళ్లు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూశారు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ హోమాలలో వాకమళ్లనారాయణ రెడ్డి ,కొలపర్తి జీవన్‌కుమార్, తుమ్మలపెంట సుధాకర్, తులసి నాగరాజ, పబ్బతి సత్యనారాయణ, బచ్చు సుధాకర్, తోట మధు, పత్తి శ్రీనివాసులు, పరిటాల వెంకటేశ్వర్లు, చప్పరపు సుబ్బారావు, రాజా వెంకటసుబ్బారావు, లక్ష్మిరెడ్డి ,వాసవిక్లబ్ అధ్యక్షులు మేధాహల్ భార్గవ్ తో పాటు పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను ఆలయ అభివృద్ది కమిటి సభ్యులు, సబ్‌జైలు సూపరింటెండెంట్ శ్రీహరి,మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ఇరిగేషన్ శాఖ ఏఈఈ ఊరిబిండి అశోక్‌కుమార్‌రెడ్డి, కాంట్రాక్టర్లు ఊరిబిండి మనోహర్‌రెడ్డి, బీరం రవిశంకర్‌రెడ్డి,సుబ్బరాజ,నాగభూషణం,పలువురు ఏర్పాటు చేశారు.దాతలను శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

# కెమిస్ట్ నూతన భవన ప్రారంభోత్సవానికి పలువురికి ఆహ్వానం

## కెమిస్ట్ అండ్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు మురళిధర్ రెడ్డి

బద్వేలు రూరల్ , ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



కడప నగరంలోని కెమిస్ట్ నూతన భవనం ఈ నెల 25 వతేదిన ప్రారంభోత్సవం సందర్భంగా మంగళవారం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ అసోసియేషన్ అధ్యక్షులు మురళిధర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు కేవి. సుబ్బారావు, సెక్రటరీ సుబ్బారెడ్డి, ట్రెజరర్ మాలేపాటి సుధాకర్‌లతో పాటు భవనం నిర్మాణానికి సహకరించిన పలువురు మెడికల్‌షాపుల యజమానులు, దాతలను మర్యా దపూర్వకంగా కలిసి ప్రారంభోత్సవ ఆహ్వానపత్రికను అందజేశారు. అనంతరం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ అసోసియేషన్ అధ్యక్షులు మురళిధర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు కేవి.సుబ్బారావులు మాట్లాడుతూ జిల్లాస్థాయిలోని పలువురు మెడికల్ షాపులు అసోసియేషన్ వారి సహకారంతో అత్యంత వైభవంగా కెమిస్ట్ భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని కావున ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. జిల్లా సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు , బిల్డింగ్ కమిటి మెంబర్లతో పాటు పలువురు పాల్గొనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సము ద్రాల రాధాక్రిష్ణ, ప్రొద్దుటూరు కిశోర్‌కుమార్, రాజు, కందుకూరి పీరయ్య, పామూరి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు సహకరించిన దాతలు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే భేటీ

దువ్వూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



స్థానిక తెలుగు గంగ బంగ్లాలో మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి వైకాపా నాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ ఎన్నికలు త్వరలో వస్తున్నాయని సీఎం జగన్ చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రతి పథకంలో నేరుగా లబ్ధిదారునికి లబ్ది చేకూరిందని కావునా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. వచ్చే 2 నెలలు పార్టీకి ముఖ్యమైన రోజులని కావునా ప్రతి ఒక్కరూ ప్రజలతో మమేకం కావాలన్నారు. ఈనెల 18వ తేదీన అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగే సిద్ధం మహా సభకు వైకాపా కార్యకర్తలను తరలించాలని తెలిపారు. అందుకు సచివాలయాల వారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యసాయ సలహారుదు తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కానాల ఓబులకొండారెడ్డి, కిరాకీ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్‌కు ఓటేద్దాం.. మళ్లీ జగనన్నను సీఎం చేసుకుందాం

## – మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ః



ప్రజలందరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పులివెందుల మున్సిపల్ కేంద్రంలోని ఎర్రగుడిపల్లె, వెంకటాపురం సచివాలయం, వెలమవారిపల్లె సచివాలయాల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం స్థానిక నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. మీకు ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందాయా లేదా అంటూ అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యల్ని ఓపికతో విని సంబంధిత అదికారులతో అక్కడే సమస్యలు తెలిపి వాటిని పరిష్కరించాలని కోరారు. అనంతరం జేసీఎస్ పార్నపల్లె కిషోర్, చంద్రమౌళిలు లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరు వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకుఓటు వేసి వైకాపాను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్‌చైర్మన్ హాఫీజ్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, జేసీఎస్‌లు పార్నపల్లె కిషోర్, చంద్రమౌళి, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, కౌన్సిలర్లు విజయ్‌కుమార్ నాయుడు, డేనియల్, వైకాపా నాయకులు సూరి, క్రిష్ణమూర్తి, కోడిగుడ్ల సంపత్, టెంకాయల రాము, బాలు, సుభాష్, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమం

ఖాజీపేట,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:



ఖాజీపేట ప్రథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని శ్రీ చైతన్య హ స్కూల్, సి.కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి.నాగ భూషణం పాల్గొని ఆరోగ్య విద్యా ద్వారా కుష్టి వ్యాధి ఒకరి నుంచి ఒకరికి ఎలా వ్యాప్తి చెందుతుంది,వ్యాధి లక్షణాలు మరియు అంగవైకల్యం ఎలా వస్తుంది దానీ నివారణ ఏ విధంగా చేయాలి మహుళార్థ మందుల ద్వారా చికిత్స వైద్యము గురించి, వ్యక్తిగత పరిశుభ్రత పైన పరిసరాల పరిశుభ్రత పైన సంక్రమణ,అసంక్రమణ వ్యాధుల పైన ఎన్‌డిడి కార్యక్రమం గురించి నులిపురుగులు నివారణ గురించి ఎన్‌టిఈపి అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఏ.శోభన్ బాబు ఏఎన్‌ఎం శాంతమ్మ,ఇందిరమ్మ, మొహంఽరునిషా, సిహెచ్‌ఓ,శిరీష,ఆశ వర్కర్లు వరలక్ష్మి,సునీత,నూరజహాన్,కశిరత్నమ్మ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కల్పవృక్ష వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం కోసు వారిపల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీనివాసుడు, శ్రీదేవి, భూదేవి సమేతంగా ఆలయ మాఢవీధుల్లో ఊరేగాడు. ఉదయం టీటీడీ వేద పండితులు కృష్ణప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్ బాబులు ఆగమశాస్త్ర ప్రకారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూప దీప నైవేద్యాలు మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, గోవింద నామ స్మరణ మధ్య స్వామి వారితో పాటు దేవేరీలను కల్పవృక్ష వాహనంలో ఉంచి మాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఎపెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు హాజరై స్వామి వార్ల దర్శనం, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సాయంత్రం హనుమంత వాహనంలో స్వామి వారిని కోసువారిపల్లె పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాల నిర్వహణ టీటీడీ ఏఈవో గోపీనాథ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ దుష్యంత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి.

# పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు

వేంపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ః



వచ్చనిచెట్లు..ప్రగతికి మెట్లు అని ప్రతిఒక్కరు బాధ్యతగా భావించి మొక్కలు నాటి పెంచాలని ట్రిపుల్‌ఐటీ ఎన్ఎస్ఎస్3 అధికారి డాక్టర్ జి.విశ్వనాథరెడ్డి అన్నారు. చక్రాయపేట మండలం చెరువు కాంపల్లెలో గత కొన్ని రోజులుగా వివిధ అంశాల మీద విద్యావాలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రామంలో మొక్కలు నాటడం వల్ల అవి పెరిగి చెట్టుగా ఏర్పడి మానవాళి మనుగడకు ఎంతగానో ఉపయోగపడుతుదన్నారు. మొక్కల పెంపకం ద్వారా వాతావరణ కాలుష్యం నివారించవచ్చని, మొక్కల పెంపకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంతేకాకుండా తమ పరిసరాల్లో శుభ్రత పాటించడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటుందన్నారు. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనం పెంపొందించాలని, అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యావాలంటీర్లు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# టీడీపీ బలోపేతానికి కృషి చేద్దాం

## – మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి

వేంపల్లె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ః



తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కలిసి, సమిష్టిగా కృషిచేద్దామని ఆ పార్టీ మండల కన్వీనరు ఎస్.రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం వేంపల్లెలోని ఆ పార్టీ కార్యాలయంలో టీడీపీ నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు మేనిఫెస్టోలో చెప్పిన పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేసేలా క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి మండల వ్యాప్తంగా మరింత మెజార్టీ వచ్చే దిశగా ఆయా బూత్ ఇన్‌ఛార్జిలు పని చేయాలన్నారు. రూట్ మ్యాప్ ప్రకారం ముందుకు వెళ్లి టీడీపీ సానుభూతి పరులతో చర్చించి ఆ పార్టీకి ఆహ్వానం పలకాలని, అందుకు సరైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరు రామమునిరెడ్డి, మైనార్టి కన్వీనరు తెలంగాణ వలి, నాయకులు ఎన్ఎస్ దర్బార్, ఎస్పీ జయచంద్రారెడ్డి, డి.వి.సుబ్బారెడ్డి, రమేష్, రామగంగిరెడ్డి, అల్లాబకాష్, శేషారెడ్డి, చంటి, మడకా శ్రీను, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం

ఖాజీపేట, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:



మండలం కేంద్రమైన తుడుములదిన్నే గ్రామములో మంగళవారం నాడు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా టీడీపీ మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ సుధాకర్ యాదవ్ గడప గడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసినటువంటి మినీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ గ్యారెంటీలను కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి పథకాల గురించి వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారం లో రాగానే సంక్షేమ పథకాలు మహాశక్తి పథకం కింద స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం,ప్రతి ఇంటికి దీపం పథకం క్రింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం,ఆడబిడ్డ నిది కింద 18 సంవత్సరాల నిండిన ప్రతి స్త్రీకి 1500 చొప్పున ప్రతినెల అకౌంట్‌లో జమచేయడం,ఇంట్లో ఎంతమంది పిల్ల లు చదువుకుంటే అందరికీ రూ.15వేలు తల్లికి వందనం కింద జమచేయడం, అన్నదాత పథకం క్రింద రైతులకు సంవత్సరానికి 20వేల రూపాయలు రైతుల అకౌంట్‌కు జమచేయడం జరుగుతుంది అని పథకాలు వివరించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పందిటి మల్హోత్రా,ఐటిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జునరెడ్డి, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి,ఏనుగు సుబ్బారెడ్డి,రామ ప్రసాద్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జులు సుబ్బయ్య వీరయ్య,జలీల్,ఖదీర్,నాగ శివరెడ్డి,ప్రతాప్, గంగిరెడ్డి రాజేష్ కుమా ర్‌రెడ్డి (చిన్న),పుల్లయ్య నాయుడు, కృష్ణారెడ్డి,గోవిందు సుబ్బయ్య,పల్లె గంగాధర్ పిచ్చినాయుడు,తెలుగుదేశం పార్టీ నాయకులు,జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ బూతులను పరిశీలించిన దిశా డీఎస్పీ రమాకాంత్

కమలాపురం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ఉన్న పోలింగ్ బూతులను మంగళవారం కడప దిశ డీఎస్పీ రమాకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపురం, వల్లూరు, వి.ఎన్.పల్లె మండలాలకు ప్రత్యేక అధికారిగా నియమించారని అందులో భాగంగా ఇక్కడి ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతుల వారీగా వసతులు ఎలా ఉన్నాయో పరిశీలించి అందుకు తగిన ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అనిబిసెంట్ యూనివర్శిటీ కల సాకారం

## నమన్వయకర్త నిస్సార్ అహ్మద్

మదనపల్లె, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



మదనపల్లె ప్రజలు, విద్యావంతులు, మేధావులు, బిటికళాశాల పూర్వ విద్యార్థులు ఎదురుచూస్తున్న అనిబిసెంట్ యూనివర్శిటీ కల వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంలో ఎంపి మిథున్‌రెడ్డి చొరవతో సాకారమైందని నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. బిటి కళాశాలను అనిబిసెంట్ యూనివర్శిటినగా అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. స్థానిక వైఎస్ఆర్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన బిటి కళాశాల గత వైభవాన్ని కోల్పోయి మూతపడే దశలో వైసిపి ప్రభుత్వం కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సభ్యులతో మాట్లాడి జీఓ తెచ్చిన ఘనత వైసిపికే దక్కుతుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వంలోకి విలీనం జరిగిన ఎనిమిదినెలల కాలంలోనే పట్టణం మరింతగా అభివృద్ధి చెందాలంటే బిటి కళాశాలను యూనివర్శిటిగా చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. అన్నమయ్యజిల్లాలో మొదటి యూనివర్శిటిగా అనిసెంబ్ యూనివర్శిటితనో పాటు రూ.500కోట్లతో మెడికల్ కళాశాల మంజూరు చేయించారన్నారు. ఇలా అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షాలు చేసిన అబద్దపు ఆరోపణలు చేయడం సబబుకు కాదన్నారు. అనిబిసెంట్ యూనివర్శిటిగా అప్‌గ్రేడ్ చేసినందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిలకు పట్టణ ప్రజలు రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్లు జింకా చలపతి, నూర్‌అజాం, నాయకులు సిలార్‌ఖాన్, వెలుగుచంద్ర, కౌన్సిలర్లు ప్రసాద్‌బాబు, డిష్ రామక్రిష్ణారెడ్డి, ఎస్‌వి.రమణ, ఈశ్వర్‌నాయక్, కరీముల్లా, రేణుక, రామిశెట్టి శివయ్య, అంజనేయులు, కత్తిరాజు, సలీం, కత్తిమంజు తదితరులు పాల్గొన్నారు.

# విందు భోజనములో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

## – మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి



రాయచోటి, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త :

రాయచోటి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విందు కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండరాయుడు, పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, పుంగనూరు టిడిపి ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాయచోటి నియోజకవర్గంలోని ప్రముఖ టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ విందు భోజనానికి హాజరైన సుమారు 20వేల మంది టిడిపి కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి తరలి వచ్చిన టిడిపి నాయకులను, కార్యకర్తలను చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్, 7 అసెంబ్లీ సీట్లు టిడిపి గెలుస్తుందన్నారు.

# కలికిరి పోలీసులపై బదిలీ వేటు

కలికిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

కలికిరి పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న నలుగురు పోలీసులపై అన్నమయ్య జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు బదిలీ వేటు వేశారు. పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై పోలీసులకు 5 సంవత్సరాలు పూర్తి కాకపోయినా బదిలీ చేయడంతో మండలంలో చర్చనీయాంశంగా మారింది. కలికిరి ఏఎస్సై మధుసూదనాచారి కలికిరి పీఎస్‌కు ఏఎస్సైగా వచ్చి 2 సంవత్సరాలు అవుతోంది. అలాగే హెడ్ కానిస్టేబుల్ మదనమోహన్‌రెడ్డి పీఎస్‌కు వచ్చి 3 నెలలు కావస్తోంది. మరో హెడ్ కానిస్టేబుల్ మనోహర్ పీఎస్ వచ్చి 3 సంవత్సరాలు అవుతోంది. అదే విధంగా కానిస్టేబుల్ అమర్‌నాథ్‌కి 5 సంవత్సరాలు పూర్తయింది. ఇలా 5 సంవత్సరాలు పూర్తయిన వారు కలికిరి పీఎస్‌లో కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్నా 5 సంవత్సరాలు పూర్తి కాని వారిపై ఎస్పీ బదిలీ వేటు వేయడం పెద్ద చర్చగా మారింది. త్వరలో ఎన్నికలు జరగనుండడంతో ఇంకా ఎందరిపై బదిలీ వేటు పడుతుందో అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏఎస్సై మధుసూదనాచారిని పెద్దమండెం, మదనమోహన్‌రెడ్డిని మదనపల్లె తాలూకా, హెడ్ కానిస్టేబుల్ మనోహర్‌ను రామసముద్రం, కానిస్టేబుల్ అమర్‌నాథ్‌ను వాల్మీకిపురం బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. వీరి స్థానంలో పోలీసు సిబ్బందిని నియమించాల్సి ఉంది.

# ప్రజలందరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

## సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు

సిద్ధవటం ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:



సిద్ధవటం మండలం నేకనాపురం గ్రామపంచాయతీలో సోమవారం రాత్రి కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ ఉత్తర్వులు మేరకు మండల పరిధిలో ప్రతి గ్రామంలో రాబోయో ఎమ్మెల్యే ఎలక్షన్స్ దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో కక్ష పూరిత కక్షలు ఉండకూడదని సజావుగా ఎలక్షన్ జరగాలని నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని గ్రామాల్లో గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉండడానికి జిల్లా అధికారుల ఆదేశాలతో కౌన్సిలింగ్ ఇస్తున్నామని రౌడీయిజం, చలామణి చేయాలని చూస్తే జైలు శిక్ష తప్పదని ప్రశాంతత వాతావరణం లో ఉండాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రాజు తెలయజేశారు.కార్యక్రమంలో సిద్ధవటం మండల ఎస్సై పెద్ద ఓబన్న,హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర రాజు స్థానిక గ్రామ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి స్థానిక పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిరాశ్రయుల వసతి గృహంలో అన్నదానం

బద్వేలు రూరల్ , ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



పట్టణంలోని నిరాశ్రయుల వసతిగృహంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఆంజనేయనగర్‌కు చెందిన కొప్పోలు ప్రదీప్‌రెడ్డి,ధనలక్ష్మి దంపతుల వివాహ వేడుకను పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఒక్కరూ సమాజానికి తమవంతు సహాయం అందించాలని కోరారు. ఆనంద నిలయంలోని వృద్దులకు పలువురు దాతలు తమ చేయూతనందించాలని కోరారు. కార్యక్రమంలో పోలయ్య, సీనియర్ అసిస్టెంట్ సరోజ, సీనియర్ అసిస్టెంట్ రమణమ్మ, ఎస్.గిరిబాబు, సుబ్బారెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ అంతరాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

## ఎస్.ఇ ఎస్.రమణ

మైదుకూరు పిబ్రవరి 13, ప్రభాత వార్త :



రానున్న వేషవికాలంను దృష్టిలో ఉంచుకోని వినియోగదారుల సౌకర్యార్థం ఎప్పటికప్పుడు కొత్త ట్రాన్సు పార్మర్లు ఎర్పాటు చేస్తూ,లైన్లు మరియు ట్రాన్సుపార్మర్ల నిర్వాహణ ఎప్పటికప్పుడు చేసుకుంటూ విద్యుత్ అంతరాయాలపై దృష్టి పెట్టాలను ఎస్ఇ ఎస్. రమణ అధికారులను ఆదేశించారు.మంగ్లవారం మైదుకూరు సబ్ డివిజన్ విద్యుత్ సిబ్బందితో సబ్ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మైదుకూరు పరిసర ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత జీవనం అధికంగా ఉంటుందని తెలియజేస్తూ ఒక రైతుకు సరైన సమయంలో స్పందిస్తే ఆరైతు పంటలు పండించి పదిమందికి ఆహారం ఉత్పత్తి చేస్తాడని అదే విధంగా తనుకూడా సంతోషంగా ఉంటాడని తెలియజేశారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పగటి పూట వీధిలైట్లు వెలగకుండా చూడాలని కోరారు. నిర్లక్ష్యంతోనే అధిక శాతం విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్నాయని విద్యుత్ ప్రమాదాల పట్ల ఒక్క క్షణం ఆలోచించి భద్రత నియమాలు పాటించి విలువైన ప్రాణాలను కాపాడాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీనివాసులరెడ్డి, డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు జివి రామిరెడ్డి,ఎఈ వెంకటేష్, మైదుకూరు,ఖాజీపేట,చాపాడు, క్షేత్రస్తాయి అధికారులు పాల్గోన్నారు.

# మోడల్ స్కూల్‌ను సందర్శించిన జిల్లా దేవాదాయ అధికారి

చిన్నమండెం, ఫిబ్రవరి 13(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను మంగళవారం జిల్లా దేవాదాయ అధికారి విశ్వనాధ్ పరిశీలించారు. ఆయన మోడల్ స్కూల్ స్పెషలాఫీసర్‌గా కూడా ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతిని అలాగే ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం దేవగుడిపల్లె గ్రామంలో జరుగుచున్న లక్ష్మీనరసింహస్వామి గుడి నిర్మాణాలను తనిఖీ చేసి నాణ్యతగా పనులను చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల వివరాల నమోదుకు ప్రత్యేక యాప్

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ః

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో సెప్టిక్ ట్యాంకు శుభ్రపరిచే కార్మికుల కోసం ప్రత్యేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హత పొందేందుకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జరగబోయే నమస్తే ప్రోగ్రాం కార్యక్రమంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నమస్తే పథకంలో భాగంగా కార్మికులు తమ వ్యక్తిగత వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

## – ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి, ఫిబ్రవరి 13, ప్రభాత వార్త :

రాయచోటి నియోజకవర్గంలోని బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో పది మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 16.48 లక్షలు విలువ చేసే చెక్కులను ప్రజాప్రతినిధులు నాయకులతో కలసి శ్రీకాంత్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా చితికిపోయిన వారికి ఆ ఇంటి పెద్ద కొడుకుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కొండంత అండగా నిలుస్తున్నారన్నారు. బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా నిలుస్తుందన్నారు.

### మండలాల వారీగా లబ్దిదారుల వివరాలు....

రాయచోటి పట్టణంలోని నాదనా స్ట్రీట్‌కు చెందిన షేక్ రఫీవున్నీసాకు రూ. 50 వేలు, చౌడేశ్వరి దేవాలయ ప్రాంతానికి చెందిన ముద్దిశెట్టి జ్ఞానేశ్వరకు రూ. 23వేలు, లక్కిరెడ్డిపల్లె ఓల్డ్ మసీదు దగ్గర ఉండే షేక్ జబ్బీజాన్‌కు రూ. లక్ష, రామాపురం సుద్దమళ్ల గ్రామం ఓబుల్‌రెడ్డిగారిపల్లెకు చెందిన పల్లా నాగలక్ష్మమ్మకు రూ. 65 వేలు, గోపగుడిపల్లెకు చెందిన చాకిబండ భాస్కర్‌కు రూ. 1.50 లక్షలు, రాయచోటి రూరల్ ఎగువ అబ్బవరం కమ్మపల్లెకు చెందిన గండే లక్ష్మి నరసమ్మకు రూ. 3.20 లక్షలు, గాలివీడు మండలం నూలివీడు గ్రామం ఆవులరెడ్డిగారిపల్లెకు చెందిన చింతంరెడ్డి లావణ్యకు రూ. 3.40 లక్షలు, అరవీడు గ్రామం ఎల్లంపల్లెకు చెందిన దేవరింటి రాజేశ్వరమ్మకు రూ. లక్ష, సంబేపల్లె మోటకట్ల గ్రామం చెరువుకిందపల్లెకు చెందిన కస్తూరికి రూ. 3 లక్షలు, రౌతుకుంట గ్రామం వంగిమళ్లవాండ్లపల్లెకు చెందిన నాగూరి అనీషకు రూ. 2 లక్షలు విలువ చేసే చెక్కులను శ్రీకాంత్‌రెడ్డి అందజేశారు.



### సీఎం సహాయనిధి అందుకున్న లబ్దిదారులు కృతజ్ఞతలు

ముఖ్యమంత్రి జగన్ సహకారాన్ని మరువలేమని సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్దిదారులు పేర్కొన్నారు. తమకు ఆరోగ్యాలు బాగలేక వైద్యానికి అప్పులు చేసి ఖర్చులు పెట్టుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ముఖ్యమంత్రి సమాయనిధి ద్వారా ఆదుకున్నారన్నారు. తమకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్ ఎంతో సహకరించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలకు లబ్దిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాష, వైస్ ఎంపిపి రమేష్‌రెడ్డి, కౌన్సిలర్ సాదక్‌అలీ, సర్పంచ్ ఉమాపతిరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మా అమరనాథరెడ్డి, మాజీ ఎంపిటిసి దాసరి చిన్నరెడ్డి, కో ఆప్షన్ సయ్యద్ అమీర్, తిరుపాల్ నాయుడు, వసంత శ్రీనివాసులురెడ్డి, ఎంపిటిసి రఘు, సర్పంచ్ అమరనాథరెడ్డి, ఎంపిటిసి కాకులపల్లె రమణారెడ్డి, లయన్ అశోక్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.